
శనివారం 12 జూలై 2025
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**ప్రజల సహకారంతో పీటీఎం విజయవంతం**

- మంత్రి లోకేష్ కృతజ్ఞతలు

4


# జనమే బలం!

- ప్రపంచానికి బలమైన ఆర్థిక వనరు జనాభానే
- జనాభా నిర్వహణకు ఉత్తమ పాలసీలు అమలు
- ప్రభుత్వ ఆఫీసుల్లో చైల్డ్ కేర్ సెంటర్లు ఏర్పాటు
- జనాభా ఎక్కువున్న దేశాలపై ప్రపంచం ఆధారపడే పరిస్థితి
- నాడు కుటుంబ నియంత్రణను ప్రోత్సహించా..
- నేడు జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నా
- దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ స్ఫూర్తి కొనసాగించాలి
- ఫెర్టిలిటీ రేటు పెరిగితేనే మానవ వనరులు సాధ్యం
- ప్రపంచ జనాభా దినోత్సవం అమరావతి సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు

2

ఒక్కరు లేక ఇద్దరు అనే పరిస్థితి నుంచి అసలు పిల్లలు వద్దనుకునే పరిస్థితికి రావడం వల్లే జనాభా సమస్య ఉత్పన్నమవుతుంది. 'దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్' అని చెప్పిన గురజాడ అప్పారావు స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం వచ్చింది. ఒకప్పుడు సమైక్యాంధ్రలో జనాభా నియంత్రణను ఉద్యమంలా చేపట్టాం. ఇప్పుడు -స్వర్ణాంధ్రలో జనాభా నిర్వహణను ఉద్యమంలా చేపట్టాలని సంకల్పిస్తున్నాం. ప్రపంచ అగ్ర దేశాలతో భారత్ పోటీ పడుతోందంటే -మనకున్న ఏకైక బలం జనాభాయేనని గుర్తెరగాలి. మనకున్న ప్రధాన బలం -మానవ వనరే. ఇక జనాభా పెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెడతాం. ఎక్కువ మంది పిల్లలను కనేవారికి ప్రోత్సాహకాలు అందిస్తాం.

*- ప్రపంచ జనాభా దినోత్సవం అమరావతి సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు*





# లీకేజీలపై దృష్టిపెట్టండి!

- యూజర్ ఫ్రెండ్లీగా.. ఆదాయార్జన శాఖలు
- ఆదాయాలు పెంచుతూనే.. కేంద్ర నిధులు రాబట్టాలి
- రూ.180 కోట్ల విలువైన నరేగా పనులు రీ-ఓపెన్ చేయించాం
- సంస్కరణలతో.. ఫలితాలు వస్తున్నాయి
- శాఖాధికారులుగా కాదు.. లీడర్లుగా వ్యవహరించండి
- ఆదాయార్జన శాఖలపై సమీక్షలో ముఖ్యమంత్రి దిశానిర్దేశం

3

వైద్యకళాశాలలో లైంగిక వేధింపులపై...

## సీఎం చంద్రబాబు సీరియస్

- కఠినచర్యలకు ఆదేశం
- నలుగురు ఉద్యోగుల సస్పెన్షన్
- క్రిమినల్ కేసులు నమోదు

- వివరాలు 4 లో..

## రౌడీయిజాన్ని సహించేది లేదు



- వైసీపీ నేతలకు ఆర్థికమంత్రి కేశవ్ హెచ్చరిక
- రాష్ట్రానికి రుణాలు రాకుండా అడ్డుకునే యత్నం
- తప్పుడు మెయిల్స్ పంపినవారిపై చర్యలు
- సీఎం చంద్రబాబు పాలనలో అభివృద్ధి పథంలో రాష్ట్రం

- వివరాలు 5 లో..

## తప్పుడు పోస్టులపై కఠిన చర్యలు



- విద్యార్థులు సోషల్ మీడియాపై అప్రమత్తంగా ఉండాలి
- హోంమంత్రి అనిత స్పష్టీకరణ

- వివరాలు 6 లో..

జీఎస్టీ వసూళ్లలో

# ఏపీ రోల్ మోడల్

- జీఎస్టీ అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- డేటా అనలటిక్స్ ద్వారా పన్నుల విశ్లేషణ
- డేటాలేక్ ద్వారా ఒకేచోటుకి శాఖల సమాచారం
- కేంద్ర, రాష్ట్ర జీఎస్టీ అధికారుల భేటీలో ఉద్ఘాటన

3

## మాటిచ్చిన మరురోజే నెరవేర్చిన చంద్రన్న!

- కొత్త సైకిళ్లు.. పిల్లల మోముల్లో వెలుగులు



*శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు గ్రామంలో గురువారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సందర్భంగా తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధి పొందిన మాధవి అనే మహిళతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా తమకు సైకిళ్లు కావాలని మాధవి బిడ్డలు సీఎంను అడిగారు. ఈ మేరకు నలుగురికి సైకిళ్లు అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అధికారులు శుక్రవారం వారి ఇంటికి వెళ్లి నాలుగు సైకిళ్లను అందజేశారు.*

# జనమే బలం!



- ప్రపంచానికి బలమైన ఆర్థిక వనరు జనాభానే
- జనాభా నిర్వహణకు ఉత్తమ పాలసీలు అమలు
- ప్రభుత్వ ఆఫీసుల్లో చైల్డ్ కేర్ సెంటర్లు ఏర్పాటు
- జనాభా ఎక్కువున్న దేశాలపై ప్రపంచం ఆధారపడే పరిస్థితి
- నాడు కుటుంబ నియంత్రణను ప్రోత్సహించా..
- నేడు జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నా
- దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ స్ఫూర్తి కొనసాగించాలి
- ఫెర్టిలిటీ రేటు పెరిగితేనే మానవ వనరులు సాధ్యం
- ప్రపంచ జనాభా దినోత్సవం అమరావతి సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): దేశానికి బలమైన ఆర్థికవనరు జనాభాయేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జనాభా పెరుగుదలకు త్వరలో మంచి పాలసీ తీసుకొస్తామన్నారు. 'దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్' అని చెప్పిన గురజాడ అప్పారావు స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సచివాలయం వద్ద ప్రపంచ జనాభా దినోత్సవంపై మొదటి అమరావతి సమ్మిట్‌కు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'జనాభా నిర్వహణ విధానం.. ప్రతి కుటుంబం ముఖ్యం–మీ అభిప్రాయం మార్గదర్శనం అనే కాన్సెప్ట్‌తో రూపొందించిన సర్వేను సీఎం ప్రారంభించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు.

## ప్రత్యుత్పత్తి రేటు పెరగాలి

సమైక్యాంధ్రలో జనాభా నియంత్రణను ఉద్యమంలా చేపట్టామని, ఇప్పుడు జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. అగ్రదేశాలతో భారత్ పోటీ పడుతోందంటే దానికి జనాభానే కారణమన్నారు. 'ఒకప్పుడు జనాభా పెద్ద సమస్యగా ఉండేది. 2004కు ముందు సీఎంగా ఉన్నప్పుడు జనాభా నియంత్రణకు ప్రోత్సాహకాలు ఇచ్చాను. ఇద్దరు పిల్లలకంటే ఎక్కుమంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులని చేస్తూ చట్టాన్ని తెచ్చాను. ఇప్పుడు ఇద్దరు పిల్లలకంటే ఎక్కువ ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా చట్టం తీసుకురావాల్సిన అవసరం ఏర్పడింది. దేశమంటే రాష్ట్రాలు, ప్రాంతాలు, పట్టణాలు, సరిహద్దులు, భూభాగాలు మాత్రమే కాదు, దేశం అంటే మనుషులు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## మన బలం మానవ వనరులు

1989 జూలై 11న ప్రపంచ జనాభా 5 బిలియన్లకు చేరిన సందర్భంగా ఐక్యరాజ్య సమితి జూలై 11ను ప్రపంచ జనాభా దినోత్సవంగా ప్రకటించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేశారు. 'ఈ రోజు ప్రపంచంలో 10నుంచి 24 ఏళ్ల వయసు ఉన్నవారు 1.8 బిలియన్లు ఉన్నారు. ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారు. కానీ జనాభా ఉన్న దేశాలవైపే అగ్రరాజ్యాలు చూడాల్సి వస్తోంది. జనాభా ఎప్పటికీ భారం కాదు... అదే మనకు తిరుగులేని ఆస్తి. ఎక్కువ జనాభా ఉన్న మన దేశంలో అభివృద్ధి సాధ్యమా? అనే పరిస్థితినుంచి ఆ జనాభానే మనకు అడ్వాంటేజ్‌గా మారింది. 140 కోట్ల జనాభా కలిగి ఉన్న మన దేశం చైనాను కూడా వెనక్కు నెట్టింది' అని ముఖ్యమంత్రి అన్నారు.

## యువశక్తి తగ్గి... వృద్ధులు పెరుగుతున్నారు

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జనాభాతోపాటు జననాల రేటు తగ్గిపోతోందని చంద్రబాబు అన్నారు. యువశక్తి తగ్గిపోయి వృద్ధులు పెరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 'ఏ దేశంలోనైతే వయోజన సమస్య వస్తుందో అక్కడ వృద్ధిరేటు నిలిచిపోతుంది. భవిష్యత్‌లోనూ సమస్యలు వస్తాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో సంతానోత్పత్తి రేటు పడిపోతోంది. అమెరికాలో 1.62శాతం,యూకేలో 1.54శాతం, హంగేరిలో 1.50 శాతం, ఫ్రాన్స్‌లో 1.49శాతం, రష్యాలో 1.47 శాతం, జర్మనీలో 1.46శాతం, కెనడాలో 1.33శాతం, జపాన్‌లో 1.23శాతం, చైనాలో 1.02శాతం, సింగపూర్‌లో 0.96 శాతం ఉంది. సంపన్న దేశాల్లో తక్కువ జననాల రేటు కన్పిస్తోంది. 2.1 కంటే తక్కువ ఉంటే జనాభా తగ్గిపోతుంది. మన దేశంలో బీహార్ 3.0, మేఘాలయ 2.9, యూపీ 2.4, జార్ఖండ్ 2.3, మణిపూర్ 2.2, తమిళనాడు 1.8, తెలంగాణ 1.8, కేరళ 1.8, కర్ణాటక 1.7, ఏపీ 1.7 శాతంగా ఉన్నాయి. జనాభా సమతుల్యత సాధించాలంటే 2.1 రేటు ఉండాలి. అప్పుడే జనన మరణాలు సమతుల్యంగా ఉంటాయి' అని సీఎం వివరించారు.

## పిల్లలను కనేవారికి విదేశాల్లో ప్రోత్సాహకాలు

పిల్లలను కనేవారికి కొన్ని దేశాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఆయా దేశాల్లో పిల్లలను కనే వారికి ఇస్తున్న ప్రోత్సాహకాల గురించి వేదికపై చదివి వినిపించారు. 'జపాన్‌లో పిల్లలు స్కూలుకు వెళ్లే వరకూ చైల్డ్ కేర్ సేవలను అందించడంతోపాటు పిల్లల చదువుకు ఆర్థిక సాయం లేదా ఉచిత విద్యను అందిస్తున్నారు. ఎక్కువమంది పిల్లలుంటే ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయంతోపాటు తక్కువ రెంట్‌తో ఇల్లు అద్దెకు ఇస్తున్నారు. దక్షిణ కొరియా దేశంలో నెలవారీగా ప్రత్యక్ష నగదు బహుమతులు అందించడంతోపాటు వివాహం, కాన్పులకు, ఐవిఎఫ్ గర్భధారణకు సాయం చేస్తున్నారు. సింగపూర్ దేశంలో బేబీ బోనస్ స్కీమ్ కింద పుట్టిన ప్రతి శిశువు కోసం కొంత నగదు అందిస్తున్నారు. మ్యాచ్ సేవింగ్స్ కింద ప్రభుత్వ సొమ్మును జోడించి పిల్లల ఖాతాల్లో వేస్తున్నారు. రష్యాలో రెండవ బిడ్డనుకంటే ఫ్రీ హెల్త్‌కేర్ కింద గర్భిణీలకు ఉచిత వైద్యం అందిస్తున్నారు. హంగేరీలో నలుగురుకంటే ఎక్కువ పిల్లలున్నవారికి జీవితాంతం ఆదాయ పన్నునుంచి మినహాయింపు ఇస్తున్నారు. చైనాలో ఇద్దరుకంటే ఎక్కువమంది పిల్లలుంటే రూ.12 లక్షలు ఆర్థికసాయం చేస్తున్నారు' అని వివరించిన సీఎం.. మరికొన్ని దేశాలు ఇస్తున్న ప్రోత్సాహకాలను కూడా వివరించారు.

## అగ్రస్థానంలో భారతీయులే..

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మన దేశంలో సుస్థిరపాలన, అభివృద్ధి జరుగుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. 1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలతో 1995లో టెక్నాలజీ విప్లవం వచ్చిందన్నారు. ఐటీతో ప్రపంచవ్యాప్తంగా మన భారతీయులు అగ్రస్థానంలో నిలిచారన్నారు. 'అమెరికాలో 43దేశాలకు చెందిన 125మంది బిలీనియర్లలో మనవారు 10 మంది ఉన్నారు. ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం మన భారతీయులకే వస్తోంది. 2047 వరకూ జనాభాపరమైన ప్రయోజనం ఉన్నప్పటికీ...సరైన సమయంలో పరిష్కార మార్గాలు అవలంభిస్తే విజేతలుగా నిలుస్తాం. ప్రపంచంలో ఉన్నవారిని కలుపుకుని చూసుకుంటే గ్రోత్‌రేట్‌లో 4వ స్థానంలో ఉన్నాం. మనం తీసుకునే పబ్లిక్‌పాలసీలు ఆర్థిక అసమానతలు తొలగించి, మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వగలిగినప్పుడే నిజమైన సుస్థిరత సాధ్యమవుతుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

## ఖర్చులు పెరుగుతున్నాయని పిల్లల్ని కనడం లేదు

జనాభా తగ్గిపోతే వృద్ధి రేటు పడిపోతుందని సీఎం ఆందోళన వ్యక్తంచేశారు. జనాభా పెరుగుదలపై సమావేశంలో పోల్‌నిర్వహిస్తే ఇద్దరు పిల్లలుండాలని 67.41 శాతంమంది, ఒకరే ఉండాలని 12.34 శాతంమంది, ముగ్గురు పిల్లలుండాలని 19.88శాతం మంది అభిప్రాయపడ్డారని వివరించారు. పిల్లలను కనడానికి యువత ఆస్తకి చూపడంలేదని, చాలామంది భార్యాభర్తలు పిల్లలను వద్దనుకునే పరిస్థితికి వచ్చారన్నారు. ఖర్చులు పెరుగుతాయని పిల్నల్లి కనడానికి ఇష్టపడటం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

## ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవుతున్నాయి

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవని, రాను రాను అవికనుమరుగవుతున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. 'గత కొన్నేళ్ల వరకు ఇంట్లో ప్రతి ఒక్కరికీ 5 కేజీల చొప్పున బియ్యం ఇచ్చేవాళ్లం. ఐదుగురు ఉంటే 25 కేజీలు ఇచ్చేవాళ్లం. అంతకంటే ఎక్కువమంది ఉంటే బియ్యం ఇచ్చేవాళ్లం కాదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఒక కుటుంబంలో పదిమంది ఉన్నా 50 కేజీల కంటే ఎక్కువ ఇచ్చేదానిపై ఆలోచిస్తున్నాం. దక్షిణ భారత దేశంలో జనాభా తగ్గిపోతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. భవిష్యత్‌లో పార్లమెంటు సీట్లు పెరుగుతాయి. కానీ దక్షిణ భారత దేశంలోని రాష్ట్రాలకు సీట్లు తగ్గిపోతాయని కొందరు ఆందోళన చెందుతున్నారు' అని అన్నారు.

## మహిళల కష్టాన్ని గుర్తించాం..

తాను మహిళా పక్షపాతినని, కొందరు మగవాళ్లు ఇంటి బాధ్యత అంతా ఆడవాళ్లదే అన్నట్టు వ్యవహరిస్తారని, అది సమంజసం కాదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆడ, మగ ఇద్దరూ సమానమేమనని, మగవారితో సమానంగా మహిళలు పనిచేస్తున్నారని అన్నారు. 'సాఫ్ట్‌వేర్ రంగంలో భర్తలకంటే భార్యల ఆదాయమే ఎక్కువ ఉంది. మహిళా శక్తి గుర్తించి న్యాయం చేసిన టీడీపీ. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చారు. మహిళా యూనివర్సిటీ పెట్టారు. ఇంటికే పరిమితమైన మహిళల కోసం నేను డ్వాక్రా, మెప్మా సంఘాలు పెట్టి ఆర్థిక చేయూత అందించాను. నా తల్లి కట్టెల పొయ్యిపై వంట చేసేప్పుడు పడిన కష్టం చూసి ఏ ఆడబిడ్డకు అలాంటి కష్టం రాకూడదని దేశంలోనే మొదటిసారిగా దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. మహిళలకు కాలేజీల్లో 33శాతం రిజర్వేషన్లు ఇచ్చాం. ఆర్టీసీ కండక్టర్లుగా నియమించాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేశారు.

## సభికులతో ముఖాముఖి..

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన తొలి సదస్సుకు వచ్చిన వారితో ముఖ్యమంత్రి కాసేపు మాట్లాడారు. జనాభా నిర్వహణపై వాళ్ల అభిప్రాయాలు అడిగారు. ఈ క్రమంలో కొందరు తమ అభిప్రాయాలు చెప్పడంతో పాటు.. కొన్ని సందేహాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 'నేను ఇటీవల కుప్పం వెళ్లినప్పుడు ఒక ఉమ్మడి కుటుంబాన్ని చూశా. మూడు తరాలవారు కలిసి ఉంటున్నారు. పనులే కాదు సంపద కూడా వారు పంచుకుంటున్నారు. ప్రభుత్వాలు కూడా ఎక్కవ మంది ఉంటే తక్కువ డబ్బు ఇస్తున్నాయి. ఇకపై జనాభా నియంత్రణ కాకుండా జనాభా నిర్వహణ విధానంతో ముందుకెళతాం. జనాభా పెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెడతాం. ఎక్కువ మంది పిల్లలను కనేవారికి ప్రోత్సాహకాలు అందిస్తాం. పిల్లలు ఇంటికి సంపద. పిల్లలు పుడితే ఇంటికి కళ వచ్చిందని సంబరాలు చేసుకునేవాళ్లం. ఎన్టీఆర్ తాతమ్మ కల అనే సినిమా తీశారు. ఎందరు పిల్లలుంటే అంత సంతోషమని అందులో చూపించారు. పిల్లలనుకనే వరం భగవంతుడు మహిళలకు ఇచ్చాడు' అని ముఖ్యమంత్రి అన్నారు. కార్యక్రమంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ మహేంద్రదేవ్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, మైనా మహిళా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సుహానీ జలోటా, పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ ఎమ్. ప్రకాశమ్మ, ప్రొఫెసర్ సంజయ్‌కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





చైతన్యరథం

# జీఎస్టీ వసూళ్లలో ఏపీ రోల్ మోడల్




- జీఎస్టీ అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- డేటా అనలటిక్స్ ద్వారా పన్నుల విశ్లేషణ
- డేటాలేక్ ద్వారా ఒకేచోటుకి శాఖల సమాచారం
- కేంద్ర, రాష్ట్ర జీఎస్టీ అధికారుల భేటీలో ఉద్ఘాటన

అమరావతి (చైతన్య రథం): జీఎస్టీ వసూళ్లలో ఏపీ దేశానికి రోల్ మోడల్‌గా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పన్ను ఎగవేతలు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన కేంద్ర, రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం జరిగింది. సమావేశానికి రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, రాష్ట్ర పన్నుల చీఫ్ కమిషనర్ బాబు ఏ, కేంద్ర రాష్ట్రాల జీఎస్టీ అధికారులు హాజరయ్యారు. డేటా అనలటిక్స్ లాంటి సాంకేతికతను వినియోగించి ఎగవేతలను అడ్డుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమర్థవంతమైన పన్ను వసూళ్ల ప్రక్రియ ద్వారా జాతీయ సంపదను పెంచాలని సీఎం సూచించారు. అది ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ఉపకరించాలన్నారు. దీనికోసం జీఎస్టీ రియలైజేషన్ కోసం కేంద్ర, రాష్ట్రాల అధికారుల మధ్య సమాచార సమన్వయం ఉండాలన్నారు. జీఎస్టీ వసూళ్లకు సంబంధించి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడేలా కార్యాచరణ ఉండాలన్నారు. వస్తున్న పన్ను వసూళ్ల సమాచారాన్ని డేటా అనలటిక్స్ ద్వారా విశ్లేషించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎగవేతలను గుర్తించేందుకు విద్యుత్ వినియోగంలాంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఏపీలో ఎలాంటి పన్ను ఎగవేతలకు అవకాశం లేకుండా చూడాలని జీఎస్టీ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## డేటా లేక్ ద్వారా సమాచారం పంచుకుంటాం

ప్రతీ వ్యవస్థా సమర్ధవంతంగా పని చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, పెట్టుబడులను ఆకర్షించటంలో ఏపీ దేశంలో 4 స్థానంలో ఉందని... అన్ని రంగాల్లోనూ ఏపీ బెస్ట్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గతంలో హైదరాబాద్‌ను అభివృద్ధి చేసినందువల్లే తెలంగాణ రాష్ట్రానికి 75 శాతంమేర ఆదాయాన్ని తెచ్చిపెడుతోందన్నారు. ఏపీలోని విశాఖ, విజయవాడ, తిరుపతిలాంటి నగరాలను అదేస్థాయికి చేరుస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో ఎక్కడా పొరపాటు జరక్కుండా చూసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల సమాచారాన్ని ఒకచోటకు చేర్చి డేటా లేక్‌ను రూపొందిస్తుందని.. ఈ సమాచారాన్ని కేంద్ర జీఎస్టీ అధికారులకూ అందుబాటులోకి తెస్తామన్నారు. రాష్ట్రానికి రావాల్సిన వనరులు సమృద్ధిగా ఉంటే ప్రతీ చిన్న అంశానికీ కేంద్రంవద్దకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. సీఐఐలాంటి సంస్థలతో కలిసి పన్ను ఎగవేతల్లేకుండా అవగాహన కల్పించాలని... అప్పటికీ అదుపులోకి రాకపోతే కఠినంగా వ్యవహరించాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో 3.4 శాతం వృద్ధి నమోదైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. త్వరలోనే విశాఖ, విజయవాడల్లో ఏర్పాటు కానున్న జీఎస్టీ ట్రిబ్యునల్స్ ద్వారా పన్ను వివాదాలు పరిష్కారమవుతాయని అధికారులు తెలిపారు. సెంట్రల్ జీఎస్టీ జోనల్ కార్యాలయం, క్వార్టర్ల నిర్మాణం కోసం అమరావతిలో 5 ఎకరాల భూమిని కేటాయించాలని కేంద్ర అధికారులు ముఖ్యమంత్రికి విన్నవించారు.

---

# లీకేజీలపై దృష్టిపెట్టండి!

- యూజర్ ఫ్రెండ్లీగా.. ఆదాయార్జన శాఖలు
- ఆదాయాలు పెంచుతూనే.. కేంద్ర నిధులు రాబట్టాలి
- రూ.180 కోట్ల విలువైన నరేగా పనులు రీ-ఓపెన్ చేయించాం
- సంస్కరణలతో.. ఫలితాలు వస్తున్నాయి
- శాఖాధికారులుగా కాదు.. లీడర్లుగా వ్యవహరించండి
- ఆదాయార్జన శాఖలపై సమీక్షలో ముఖ్యమంత్రి దిశానిర్దేశం




అమరావతి (చైతన్య రథం): సంస్కరణల అమలు ద్వారా రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సంక్షేమం అందిస్తూ.. అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ఆదాయార్జన శాఖల ద్వారా మరింత రెవెన్యూ పెరగాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆదాయార్జన శాఖలపై సీఎం సమీక్ష నిర్వహించారు.

వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, మున్సిపల్, పంచాయతీరాజ్, అటవీ శాఖలపై చంద్రబాబు సమీక్షించారు. ఆయా శాఖల్లో ఆదాయార్జనకు సంబంధించి పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. లక్ష్యాలకు అనుగుణంగా ఆదాయ సముపార్జన అనేది ఎంతవరకు చేయగలిగామనే అంశంపై వివిధ శాఖల ఉన్నతాధికారులు సీఎంకు వివరించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "రాష్ట్రంలోని ఆదాయార్జన శాఖలు సొంతంగా ఆదాయాలు పెంచుకోవడంపైనా దృష్టి సారించాలి. ఆదాయ సముపార్జనలో ఉన్న లీకేజీలను గుర్తించి.. వాటిని నివారిస్తూ.. రాష్ట్రానికి ఆదాయం పెంచేలా చూడాలి.

ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆదాయాలను ఎలా ఆర్జించాలనే అంశాలపై దృష్టి సారించాలి. వివిధ పథకాల్లో కేంద్రంనుంచి ఎలా నిధులున్నాయో గుర్తించి.. ఆమేరకు ప్రతి పైసానూ రాష్ట్రానికి తెచ్చుకునేలా కార్యాచరణ అమలు చేయాలి. రాష్ట్ర సొంత ఆదాయాలు పెంచుకుంటూనే.. కేంద్ర నిధులపై దృష్టిపెడితే రాష్ట్ర ఖజనాకు నిధుల ఇన్‌ఫ్లో పెరుగుతుంది. ఈ దిశగా అధికారులు నిరంతరం పని చేస్తూనే ఉండాలి" అని ముఖ్యమంత్రి సూచించారు.

## రూ.180 కోట్ల విలువైన ఉపాధి పనుల బిల్లులు వచ్చేలా చేశాం

"2014-19 మధ్యకాలంలో చేపట్టిన రూ.180 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులను గత ప్రభుత్వం నిలిపేసింది. దీనివల్ల ఆ డబ్బులు కేంద్రంనుంచి రాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ఆగిపోయిన ఉపాధి హామీ పనులను తిరిగి రీ-ఓపెన్ చేయించాం. ఏడాదిపాటు నిరంతరం ఫాలో అప్ చేయడంవల్ల 3.52 లక్షలకుపైగా పనులను మళ్లీ రీ-ఓపెన్ చేసేందుకు కేంద్రం అంగీకరించింది. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు త్వరగా ప్రాసెస్ చేయాలి. నెల రోజుల్లోగా ఈ పనులకు సంబంధించిన రూ.180 కోట్లు వచ్చేలా చేయాలి. ఇక గత ఏడాదిలానే ఈసారీ గ్రామాల్లో నరేగా పనులను ప్రాధాన్యతల వారీగా గుర్తించి.. గ్రామ సభల్లో ఆమోదం తీసుకోవాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్సైజ్, ఇసుక, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్లలాంటి శాఖల్లో సంస్కరణలు తెచ్చాం. ఇవి సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఈ సంస్కరణలతో ప్రజలకు మేలు జరుగుతోంది. రాష్ట్రానికి కొంతమేర ఆదాయం పెరిగింది. ప్రజలతో నిత్యం సంబంధం కలిగివుండే ఆదాయార్జన శాఖల పనితీరు మెరుగ్గా ఉండాలి. ఆయా శాఖల పనితీరు మీద ప్రజల్లో సంతృప్తిస్థాయి కూడా పెరగాలి. ప్రస్తుతం అన్న క్యాంటీన్లు, పెన్షన్ల పంపిణీవంటి వాటిల్లో సంతృప్తిస్థాయి 90శాతం దాటింది. స్టాంపులు రిజిస్ట్రేషన్లు, మున్సిపల్, పంచాయతీ రాజ్, ఎక్సైజ్, గనులువంటి శాఖల్లో కూడా సంతృప్తస్థాయి 90 శాతం వచ్చేలా అధికారులు పని చేయాలి" అని చంద్రబాబు ఆదేశించారు.

## అధికారులు సమర్ధ నాయకత్వం అందించాలి

ఆదాయార్జన శాఖలను లీడ్ చేస్తున్న అధికారులు వినూత్నంగా ఆలోచించాల్సిన అవసరంఉందని సీఎం చంద్రబాబు హితబోధ చేశారు."ఈ శాఖలకు చెందిన అధికారులు చక్కటి నాయకత్వం అందిస్తే.. ఆయా శాఖల పనితీరు మరింత మెరుగ్గా ఉంటుంది. ఆయా శాఖల్లో ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి" అన్నారు. నాయకులుగా ఆలోచించి..పనిచేస్తే ఎలాంటి సమస్యకైనా పరిష్కారం లభిస్తుంది. రాష్ట్రానికి అభివృద్ధి ఎంత ముఖ్యమో.. సంక్షేమమూ అంతే ముఖ్యం. రెండూ సమపాళ్లల్లో ఉండాల్సిందే. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని.. రాష్ట్రాన్ని మరింత ప్రగతిబాటన పయనించే విధంగా పని చేయాలి" అని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


చైతన్యరథం



*గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు మర్యాదపూర్వక భేటీ. రాష్ట్రంలోని తాజా పరిస్థితులు, పరిపాలన అంశాలను వివరించిన ముఖ్యమంత్రి. త్వరలో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన దృష్ట్యా ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.*

## వైద్యకళాశాలలో లైంగిక వేధింపులపై
# సీఎం చంద్రబాబు సీరియస్

- కఠినచర్యలకు ఆదేశం
- నలుగురు ఉద్యోగుల సస్పెన్షన్
- క్రిమినల్ కేసులు నమోదు



అమరావతి (చైతన్యరథం): కాకినాడలోని రంగరాయ వైద్యకళాశాలలో విద్యార్థినుల పట్ల లైంగిక వేధింపుల ఘటనపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులపై కఠిన చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి నివేదిక ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబుకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పూర్తి వివరాలతో నివేదిక సమర్పించారు.

కాగా లైంగిక వేధింపులకు పాల్పడిన నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్ తెలిపారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌తో కలిసి కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. లైంగిక వేధింపులపై ఫిర్యాదు చేస్తూ ఈ నెల 9న కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్‌కు ఓ విద్యార్థిని నుంచి మెయిల్ వచ్చింది. లైంగిక వేధింపులకు సంబంధించి ఈ నెల 8న కొందరు విద్యార్థినులు ఫ్యాకల్టీ వద్ద విలపించడంతో కళాశాల అంతర్గత కమిటీ ద్వారా విచారణ జరిపించారు. మైక్రోబయాలజీ, పాథాలజీ, బయో కెమిస్ట్రీ విభాగాల్లో కొందరు సిబ్బంది తమ పట్ల అసభ్యంగా వ్యవహరించిన తీరును దాదాపు 50 మంది విద్యార్థినులు కమిటీ ముందు బయటపెట్టారు. నలుగురు ఉద్యోగులు వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. బయోకెమిస్ట్రీ ల్యాబ్లో టెక్నీషియన్‌గా పనిచేస్తున్న కల్యాణ్ చక్రవర్తిపై ఎక్కువ ఫిర్యాదులు అందాయి. వాట్సాప్‌లో అసభ్య మెసేజ్‌లు పంపిస్తూ, నీచపు వ్యాఖ్యలు చేస్తున్నట్లు గుర్తించాం. కొంతమంది విద్యార్థులతో మాట్లాడినప్పుడు కల్యాణ్ చక్రవర్తితో పాటు జిమ్మిరాజు, గోపాలకృష్ణ, ప్రసాద్ పేర్లు కూడా బయటకు వచ్చాయి. వారిపైనా చర్యలు తీసుకున్నాం. వారిని సస్పెండ్ చేసిన అనంతరం విచారణ చేపట్టాం. కళాశాలలో గతంలో ఇలాంటివి జరిగాయా? అనే కోణంలో విచారించాం. వేధింపులపై మెయిల్ పంపిన విద్యార్థినిని అభినందిస్తున్నామని అని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**మూడు ఫిర్యాదులు అందాయి: ఎస్పీ బిందుమాధవ్**

ఈ ఘటనపై శుక్రవారం ఉదయం నుంచి మూడు ఫిర్యాదులు అందాయని ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో 2, టూ టౌన్ స్టేషన్‌లో ఒక ఫిర్యాదు వచ్చిందన్నారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

## కార్యకర్త మృతికి సీఎం సంతాపం

అమరావతి (చైతన్య రథం): రాజమండ్రి రూరల్ నియోజకవర్గం మోరంపూడి జంక్షన్‌కు చెందిన తెలుగుదేశం కార్యకర్త ఆకుల కృష్ణ (88) మృతికి ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం తెలిపారు. తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడుకి వీరాభిమానిగా ఉన్న కృష్ణ క్యాన్సర్‌బారిన పడి మృతి చెందారు. కొద్దిరోజుల క్రితం తన ఆరోగ్యం క్షీణిస్తున్న సమయంలో ఒకసారి తన అభిమాన నేత చంద్రబాబును చూడాలని కృష్ణ ఆకాంక్షించారు. ఆయన కోరికను తెలుసుకున్న ముఖ్యమంత్రి స్వయంగా వీడియో కాల్ చేసి కృష్ణతో మాట్లాడారు. వృద్ధాప్యంలో క్యాన్సర్‌తో పోరాడిన కృష్ణ శుక్రవారం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పార్టీ ఒక విలువైన కార్యకర్తను కోల్పోయిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

### ప్రజల సహకారంతోనే
## మెగా పీటీఎం 2.0 సరికొత్త చరిత్ర
**- మంత్రి లోకేష్ కృతజ్ఞతలు**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ-ప్రైవేటు పాఠశాలలు, కాలేజీల్లో మెగాపీటీఎం 2.0 (తల్లి దండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం)ని విజయవంతం చేసిన అందరికీ విద్య,ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. విద్యాశాఖ,సమగ్రశిక్షా అధికారులు, సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, దాతలు, పూర్వవిద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రభుత్వశాఖలు, మీడియాతోపాటు ప్రజలసహకారంతోనే మెగాపీటీఎం 2.0సరికొత్త చరిత్ర సృష్టించిందన్నారు. స్వచ్ఛందంగా సమాజం అందించిన ఈ సహకారం విద్యా వ్యవస్థ వికాసానికి ఎంతో దోహదపడుతుందని మంత్రి లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# కష్టంలో కనిపెట్టుకుంటూ..!

**- వృద్ధురాలికి పెద్దకొడుకుగా లోకేష్**
**- పార్టీ సానుభూతిపరురాలిని ఆదరిస్తూ..**

గుంటూరు (చైతన్య రథం): కార్యకర్తలు కష్టంలో ఉన్నారని తెలిస్తే తక్షణం స్పందించే గుణంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకంటే రెండడుగులు ముందే ఉంటున్నారు విద్యా మంత్రి నారా లోకేష్. తెలుగుదేశం పార్టీ సానుభూతిపరురాలు, తాడికొండ నియోజకవర్గం కంతేరు గ్రామవాసి కర్లపూడి వెంకాయమ్మ కష్టంలో ఉందని తెలియడంతోనే.. తక్షణ సాయంగా నారా లోకేష్ తన సొంత నిధుల నుంచి రూ.50 వేలు ఆర్థిక సాయం అందించారు. పూర్వాపరాల్లోకి వెళ్తే.. 2022 మే 16న అప్పటి వైసీపీ ప్రభుత్వ అవినీతి వ్యవహారాలపై గుంటూరు కలెక్టరేట్‌లో బహిరంగంగా విమర్శించారు వెంకాయమ్మ. 2024లో వచ్చేది తెలుగుదేశం పార్టీయేనని, అలాకాని పక్షంలో తనకున్న ఒకటిన్నర ఎకరం భూమి వదులుకుంటానని కూడా వైసీపీతో సవాల్ చేశారు. వెంకాయమ్మ సవాల్‌తో ఆగ్రహానికి గురైన వైసీపీ నేతలు.. కక్షతో ఆమెకు పెన్షన్ రాకుండా అడ్డుకున్నారు. అప్పటికి అధికారంలో లేకున్నా.. విషయం తెలుసుకున్న నారా లోకేష్.. వెంకాయమ్మ ఇంటికి పెద్ద కొడుకై ఆదుకుంటూ వచ్చారు. ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు వచ్చినా.. వెంకాయమ్మను లోకేష్ ఆదుకుంటూ వచ్చారు. తాజాగా వెంకాయమ్మ అనారోగ్యానికి గురవ్వడంతో.. వైద్య ఖర్చులకు తక్షణ సాయంగా లోకేష్ తన సొంత నిధుల నుండి రూ.50 వేలు వెంకాయమ్మ బ్యాంకు ఖాతాకు బదిలీ చేసి.. ఏ స్థాయికి ఎదిగినా తనను నమ్ముకున్న సామాన్యుల చెంతనే ఉండే ప్రజా నాయకుడు అనిపించుకున్నారు లోకేష్. భవిష్యత్తులో ఎలాంటి కష్టం వచ్చినా.. తానున్నానన్న విషయం మరువద్దని లోకేష్ ఆమెకు భరోసానివ్వడం -ఆ ఇంటి పెద్ద కొడుకు పాత్రను విస్మరించక పోవడమే.

# 151 సీట్లు ఇస్తే జగన్ తాడేపల్లి ప్యాలెస్‌లో నిద్రపోయాడు

- 11 సీట్లు ఇస్తే నెలకోసారి బయటకు వస్తున్నాడు
- ఒక్క సీటు కూడా ఇవ్వకపోతే ప్రజల మధ్యనే తిరుగుతాడు
- కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- 75 ఏళ్లలో విద్యుత్‌కు నోచుకోని ప్రాంతాలకూ కరెంట్ అందించాం
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



యర్రగొండపాలెం (చైతన్యరథం): 2019 సాధారణ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి 151సీట్లు ఇస్తే... ఐదేళ్ల పాటు తాడేపల్లి ప్యాలెస్‌లో పడుకున్నాడని, గత ఎన్నికల్లో 11 సీట్లు ఇస్తే నెలకు ఒకసారి ప్రజల మధ్యకు వస్తున్నాడని, వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటు కూడా ఇవ్వకపోతే ప్రజల మధ్యే ఉంటాడని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎద్దేవా చేశారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలో శుక్రవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పుల్లల చెరువు మండలం, ఐ.టి.వరంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పించారు. అనంతరం 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు మంత్రి భూమి పూజ చేశారు. ఐ.టి.వరంలో ఇంటింటి ప్రచారం చేసి... సంవత్సరకాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలున్న కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు.కూటమి ప్రభుత్వ హామీల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందుకుంటున్న లబ్ధిదారులతో మంత్రి గొట్టిపాటి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.... రాష్ట్రంలోని అర్హులందరికీ సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నీ అందుతాయని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేస్తున్నామని తెలిపారు. పెన్షన్లను పెంచడంతోపాటు దీపం పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ సిలండర్లు ఇచ్చామని, ఇంట్లో ఉన్న విద్యార్థులందరికీ తల్లికి వందనం కింద రూ.13,000 తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు. 67లక్షల మందికి తల్లికి వందనం పథకంలో భాగంగా ఒకే రోజు రూ.10,000 కోట్లు జమచేయడం దేశంలోనేక రికార్డు అన్నారు. ఆగస్ట్ నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు.

స్వాతంత్ర్యంవచ్చి 75సంవత్సరాల తరువాత కూడా ఇంకా విద్యుత్ లేని తండా వాసులకు, ఎస్టీ కాలనీలకు కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తరువాత కరెంట్ అందించామని మంత్రి తెలిపారు. అదే విధంగా టైగర్ రిజర్వ్‌ప్రాంతాల్లో కూడా సోలార్, బ్యాటరీ స్టోరేజ్ ద్వారా విద్యుత్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చామని చెప్పారు.

**కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 12 ఎమ్మెల్యే సీట్లలో తరువాతి ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థులే విజయం సాధించాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. తాము అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నామని.... వైసీపీ నేతలు అరాచకమే ధ్యేయంగా పని చేస్తున్నారని తెలిపారు. 175 సీట్లు గెలుస్తామని జగన్ చెప్పిన మోసపు మాటల్ని నమ్మి ఎంతో మంది పందేలు కట్టి ప్రాణాలు కోల్పోయారన్నారు. అటువంటి వారికి విగ్రహాలు పెడుతూ, కారు కింద మనుష్యుల్ని తొక్కించుకుంటూ వెళ్లడమే జగన్ చేసే అభివృద్ధి అని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. ఇటువంటి అరాచక శక్తుల్ని ప్రోత్సహించాలో వద్దో ప్రజలే తేల్చుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటే ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. సంవత్సరకాలంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు కూడా గమనించాలని కోరారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే ఒక సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేశామని, వచ్చే ఐదు నెలల్లో దీనిని అందుబాటులోకి తెస్తామన్నారు. అదే విధంగా రైతులకు వ్యవసాయంలో విద్యుత్ ఇబ్బందులు లేకుండా మరో రెండు సబ్ స్టేషన్లను కూడా ఏర్పాటుచేస్తామని మంత్రి గొట్టిపాటి హామీఇచ్చారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గాన్ని నా సొంత నియోజకవర్గంలా అభివృద్ధి చేస్తానని, అన్ని విధాలా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు, దర్శి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మితో పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో నెంబర్‌వన్‌గా నర్సీపట్నం

- యంత్ర పరికరాలతో రైతుకు మేలు
- స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు
- ఆధునిక యంత్రాల ప్రదర్శన ప్రారంభం



నర్సీపట్నం(చైతన్యరథం): నర్సీపట్నం మార్కెట్ కమిటీ ఆవరణ లో వ్యవసాయ ఆధునిక యాంత్రీకరణ ప్రదర్శనను స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి, కౌన్సిలర్ చింతకా యల పద్మావతి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీలు ఏర్పాటు చేసిన వ్యవసాయ యంత్రా లను పరిశీలించారు. మినీ ట్రాక్టర్‌ను స్వయంగా నడిపి దాని పనితీరు ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం రాయితీ పై అందిస్తున్న యంత్ర పరికరాలను రైతులు సద్వి నియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది కి నర్సీపట్నం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో ప్రథమ స్థానానికి తీసుకెళ్లే లక్ష్యంతో కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు తాము చూసిన యంత్రాల్లో అవసరమైన వాటిని ఎంపిక చేసుకోవచ్చని, వీటిపై రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం చర్య లు తీసుకుంటుం దని హామీ ఇచ్చారు. ఇప్పటికే రూ. 2 లక్షలు చెల్లిస్తే రూ. 10 లక్షల విలువ చేసే పురుగు మందు స్ప్రే డ్రోన్లు మండ లానికి రెండు చొప్పున ఆసక్తిగల రైతులు వీటిని తీసుకుంటే ఉపాధితో పాటు సాగులో కూడా ఆధునికీకరణ సాధ్యమవుతుంద ని అన్నారు. ఈ యంత్రాల వల్ల కూలీల కొరత అధిగమించవచ్చని తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ పని పూర్తవడం వల్ల సమ యంతో పాటు ఖర్చులు కూడా తగ్గుతాయని వివరించారు.

### యువ రైతుకు అభినందన

ఇటీవల నిర్వహించిన జాబ్‌మేళాలో ఎంపికైన 348మందిలో కేవలం 70మంది మాత్రమే ఉద్యోగాల్లో చేరారని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవసాయాన్ని పూర్వం మాదిరిగానే గౌరవ పూర్వకంగా కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అరటి పళ్ళు మగ్గే విధంగా ప్రత్యేక స్టోరేజ్ ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. ఈసందర్భంగా గైరంపేటకు చెందిన యువకుడు శివ గణేష్ ఐదెకరాలలో అరటి, పామాయిల్ తోటను ఆదర్శంగా సాగుచేస్తుండడంతో ప్రత్యేకంగా అభినందించారు. రైతులకు యంత్రాల కొనుగోలుకు అవసరమైతే బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు సహకరిస్తానని చెప్పారు. అనంతరం వ్యవసాయశాఖ అధికారులు యంత్రాల పనితీరును ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వారా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, వైస్‌చైర్మన్ కన్నయ్యనాయుడు, జెడ్పీటీసీ రమణమ్మ, జనసేన పార్టీ ఇన్‌చార్జ్ రాజన్న సూర్యచంద్ర, వ్యవసాయశాఖ, రైతు సాధికారసంస్థ అధికారులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గసభ్యులు, నాలుగు మండలాల టీడీపీ అధ్యక్షులు, శాస్త్రవేత్త జగన్నాధరావు, ఆర్డీవో వి.వి.రమణ, తహసీల్దారు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు బుద్ధి చెప్పినా తీరు మారని వైసీపీ నేతలు

- అవే అబద్ధాలు, తప్పుడు ప్రచారాలు
- నవరత్నాల పేరుతో మోసం చేసింది జగన్ కాదా?
- రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా హామీలన్నీ అమలు చేస్తున్నాం
- వైసీపీ మళ్లీ అధికారంలోకి రావడం పగటి కల
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



తూర్పు నాయుడుపాలెం (చైతన్యరథం): ఆత్మీయ సమావేశాల పేరుతో వైసీపీ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. శుక్రవారం కొండపిలో వైసీపీ నేతల ఆత్మీయ సమావేశంలో ఆ పార్టీ నేతలు మాట్లాడిన వ్యాఖ్యలకు మంత్రి డా.స్వామి కౌంటర్ ఇస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రజలు బుద్ధి చెప్పినాసరే వైసీపీ నేతల తీరు ఏ మాత్రం మారలేదు, నిస్సిగ్గుగా అవే అబద్ధాలు చెబుతున్నారని మంత్రి డా.స్వామి దుయ్యబట్టారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం మేము ఏడాదిలోనే చేశాం. జగన్‌లా మోసం చేయకుండా రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇచ్చాం. మహిళలకు ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం. నవరత్నాల పేరుతో నవ మోసాలు చేసింది జగన్ కాదా? వైసీపీ మళ్లీ అధికారంలోకి రావడం పగటి కల. 2029 ఎన్నికల తరువాత రాష్ట్రంలో అంతరించే రాజకీయ పార్టీల జాబితాలో వైసీపీ చేరడం ఖాయం. మేం ఎవరిపైనా అక్రమ కేసులు పెట్టడంలేదు. తప్పు చేసిన వారిపైనే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నాం. బాబాయి గొడ్డలి వేటు, కోడికత్తి, గులకరాయి డ్రామాల్లో రక్తి కట్టించిన జగన్‌ని మించిన నటుడు ఎవరైనా ఉన్నారా? వైసీపీ నేత ఆదిమూలపు సురేష్ ఒకసారి చొక్కా విప్పినందుకే ప్రజలు అడ్రస్ లేకుండా తరిమేశారు. ఇప్పుడు మళ్లీ నిస్సిగ్గుగా వైసీపీ అధికారంలోకి వస్తే రప్పా రప్పా పాలన సాగిస్తామంటూ మాట్లాడుతున్నాడు. జగన్‌కి అంటే బుద్ధి లేదు, గతంలో మంత్రిగా పనిచేసిన సురేష్‌కి కూడా బుద్ధి లేదా? సురేష్ ఇప్పటి వరకు 3 నియోజకవర్గాలు మారారు. ఈ సారి ఎక్కడికి పారిపోతారో. వైసీపీ నేత రోజా నగరిలో చిత్తు చిత్తుగా ఓడిపోయి దిక్కుతోచక ఇక్కడ కొచ్చి పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారు. వైసీపీ హయాంలో మహిళలపై దాడులు, అఘాయిత్యాలు జరిగితే రోజా ఎందుకు నోరు మెదపలేదు. కొండపి నియోజకవర్గం కూటమి పాలనలో అభివృద్ధి పథంలో దూసుకెళ్తూ ప్రజలంతా ప్రశాంత జీవనం సాగిస్తున్నారు. వైసీపీ హింసా రాజకీయాలకి, రౌడీ మూకలకు ఇక్కడ స్థానంలేదు. వైసీపీ మరోసారి అధికారంలోకి రావడం పగటి కల అని, మళ్లీ వచ్చేది కూటమి ప్రభుత్వమేనని మంత్రి డా. స్వామి స్పష్టం చేశారు.

# రౌడీయిజాన్ని సహించేది లేదు



- వైసీపీ నేతలకు ఆర్థికమంత్రి కేశవ్ హెచ్చరిక
- రాష్ట్రానికి రుణాలు రాకుండా అడ్డుకునే యత్నం
- తప్పుడు మెయిల్స్ పంపినవారిపై చర్యలు
- సీఎం చంద్రబాబు పాలనలో అభివృద్ధి పథంలో రాష్ట్రం

అనంతపురం (చైతన్యరథం): వైసీపీ నేతలు రౌడీయిజంతో బెదిరించాలని చూస్తే సహించేదిలేదని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా కణేకల్‌లో శుక్రవారం సుపారిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పయ్యావుల మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ పరామర్శల పేరుతో రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. జగన్ రోడ్డు మీదకు వస్తే ఆయన కారు కింద తలకాయలు కానీ.. మామిడికాయలు కానీ పగలాల్సిందే అంటూ దుయ్యబట్టారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో ట్రాక్టర్లు లాక్కొచ్చి బలవంతంగా మామిడికాయలు కింద పారబోశారని... చివరికి డ్రోన్ కెమెరాలో దొరికి పోయారని విమర్శించారు. ప్రజలకోసం పనిచేస్తున్న పోలీసు వ్యవస్థను కించపరిచేలా మాట్లాడటం వైసీపీ నేతల ఆహంకారానికి నిదర్శనమన్నారు.

రుణాలను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు కుటిల యత్నాలు చేస్తున్నారని మంత్రి పయ్యావుల విమర్శించారు. తప్పుడు మెయిల్స్ పంపించి పెట్టుబడి దారులను అడ్డుకునే యత్నం చేస్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి మేలు జరుగుతుంటే అడ్డుకునేందుకు వైసీపీ నేతలు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. తప్పుడు మెయిల్స్ పెట్టి లేఖలు రాసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. సీఎం చంద్రబాబు ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే.. భారీగా పెట్టుబడులు రప్పిస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో దారుణంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెడుతున్నారన్నారు.

### బుగ్గన బుర్రకథలు ఆపాలి

మాజీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వెటకారం తగ్గించుకుంటే మంచిదని హితవు పలికారు. పార్టీలో అస్తిత్వం కోసం నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని.. ఇప్పటికైనా బుర్రకథలు ఆపాలన్నారు. దోమల మీద యుద్ధం, గాల్లో యుద్ధం మీరు చేశారని... అందుకే ప్రజలు కాల్చివాత పెట్టారని ఎద్దేవా చేశారు.

లిక్కర్ స్కామ్‌కు సంబంధించి సిట్ దర్యాప్తులో చాలా ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. లిక్కర్ స్కామ్‌లో ఐఐటీ ప్రొఫెషనల్స్, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని పెట్టెలకు పెట్టెలు డబ్బులు తరలించారని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో వెల్లడవుతున్న వాస్తవాలు దేశం మొత్తం నివ్వెరపోయే ఉన్నాయన్నారు.

కాగా.. సుపారిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పయ్యావులతో పాటు రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ గడిచిన సంవత్సర కాలంగా కూటమి ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు మంత్రి, ఎమ్మెల్యే తెలియజేశారు.

## మద్యం కుంభకోణం...
# సిట్ విచారణకు రజత్ భార్గవ



విజయవాడ (చైతన్యరథం): మద్యం కేసులో విశ్రాంత ఐఏఎస్ అధికారి రజత్ భార్గవ సిట్ ఎదుట హాజరయ్యారు. విజయవాడలోని సిట్ కార్యాలయంలో శుక్రవారం అధికారులు ఆయనను విచారించారు. ఉదయం 10 గంటలకు రజత్ భార్గవ విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. అనారోగ్యం రీత్యా రాలేనని బదులిచ్చారు. కానీ, తప్పనిసరిగా హాజరు కావాలని సిట్ స్పష్టం చేయడంతో ఆలస్యంగా విచారణకు హాజరయ్యారు. వైసీపీ హయాంలో రజత్ భార్గవ ఎక్సైజ్ శాఖ ప్రత్యేక కార్యదర్శిగా పనిచేశారు. దీంతో మద్యం విధానంపై విడుదలైన జీవోలు, లావాదేవీలు తదతర విషయాలపై సిట్ అధికారులు ఆయన్ను విచారించారు. డిస్టిలరీలు, మద్యం సరఫరా కంపెనీల నుంచి ముడుపులు కొల్లగొట్టేందుకు వీలుగా అడ్డగోలు విధాన నిర్ణయాలు తీసుకుని, ఆ మేరకు ఉత్తర్వులు ఇచ్చి ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొట్టారని రజత్ భార్గవపై అభియోగాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసులో పలువురు నేతలు, అధికారుల్ని సిట్ విచారించి అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

# వైసీపీ నేతల పగటి కలలు

- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఎద్దేవా
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్న కూటమి ప్రభుత్వం
- అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లుగా సీఎం చంద్రబాబు సుపరిపాలన
- ఆర్థిక ఇబ్బందులున్నా హామీలన్నీ అమలు చేస్తున్నాం



అవుకు (చైతన్యరథం): మరోసారి అధికారం అంటూ వైసీపీ నేతలు పగటి కలలు కంటున్నారని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో తొలి ఏడాది విజయవంతంగా పూర్తి చేసిన నేపథ్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నంద్యాల జిల్లా అవుకు మండలం చెర్లోపల్లి గ్రామంలో మంత్రి జనార్దన్‌రెడ్డి పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని వివరించారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని ఆరా తీశారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించేందుకు క్షేత్రస్థాయిలో తిరుగుతున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన మేరకు ఇంటింటికి తిరిగి ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నామని మంత్రి జనార్దన్ రెడ్డి తెలిపారు.

### ప్రజలు దుర్మార్గ పాలన వద్దనుకున్నారు

సూపర్ సిక్స్‌పై నాడు ఎన్నికల్లో వైసీపీ విష ప్రచారం చేసినా..ప్రజలు కూటమిని నమ్మి మమ్మల్ని గెలిపించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఒకేసారి పెన్షన్ రూ. 3000 నుంచి 4000కి పెంచి.. పెండింగ్ ఉన్న మూడు నెలల పెన్షన్ మొత్తం కలిపి ఒకేసారి రూ.7000 అందించాం. గత ప్రభుత్వం మాదిరిగా ఏడాదికి రూ.250 పెంచుతూ ప్రజలను మోసం చేయకుండా, అధికారంలోకి వచ్చిన నాటి నుండే ఎలాంటి ఆంక్షలు లేకుండా పెన్షన్లు అందిస్తున్నాం. వాలంటీర్లు లేకపోయినా, సచివాలయాల సిబ్బందితో 1వ తారీఖునే రూ.4000 పింఛన్ అందిస్తున్నాము. నాడు అమ్మ ఒడి పేరుతో అమ్మలను జగన్‌రెడ్డి మోసం చేస్తే.. మేము తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ పథకం అమలు చేస్తున్నాం. చెర్లోపల్లి గ్రామంలో ఒక్కరే సంతానం ఉన్న తల్లులు 137 మందికి, ఇద్దరు పిల్లలున్న తల్లులు 130 మందికి, ముగ్గురు పిల్లలు ఉన్న తల్లులు 34 మందికి, నలుగురు పిల్లలు ఉన్న తల్లులు ముగ్గురికి తల్లికి వందనం డబ్బులు ఇస్తున్నాము. త్వరలోనే రైతులందరికీ అన్నదాత సుఖీభవ నిధులు జమచేస్తాం.నాడు జగన్‌కు 151 సీట్లు ఇచ్చిన ప్రజలు.. ఇక మీ దుర్మార్గపు పరిపాలన అవసరం లేదని 11 సీట్లకే పరిమితం చేశారు. ఒకవైపు సంక్షేమం, ఇంకొకవైపు అభివృద్ధి సమపాళ్లలో తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత వైసీపీ నేతలకు లేదు. ఏ మొహం పెట్టుకొని మళ్లీ పాదయాత్రతో ప్రజల వద్దకు వెళ్లాలని అనుకుంటున్నారో ఎవరికీ అర్థం కావడం లేదు. సూపర్ సిక్స్ పథకాలన్నీ కూటమి ప్రభుత్వంలో విజయవంతంగా అమలు చేస్తున్నారని.. ప్రజలకు చెప్పడానికి పాదయాత్ర చేయాలనుకుంటున్నారా అని మంత్రి జనార్దన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

### కక్ష సాధింపులు లేవు

మీ కారు కింద ఒక అభాగ్యుడిని తొక్కుకుంటూ వెళ్లి, ఒక నిండు ప్రాణం కోల్పోవడానికి కారణమైన జగన్‌కు మమ్మల్ని విమర్శించే నైతికత లేదు. కూటమి ప్రభుత్వంలో ఎవరి మీద కక్ష సాధింపు చర్యలు లేవు. మీలాగా ఎవరి మీద అక్రమ కేసులు పెట్టడం లేదు లేదు. స్వేచ్ఛగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా ధర్నాలు చేసుకోమని చెప్పిన ప్రభుత్వం మాది. ప్రతిపక్ష హోదా కూడా మీకు దక్కలేదంటే.. ప్రజలు మిమ్మల్ని అంతగా తిరస్కరించారని అర్థం. తిరిగి అధికారంలోకి రావాలనే మీ కలలు నెరవేరే పరిస్థితి క్షేత్రస్థాయిలో లేదు. మేము అనునిత్యం ప్రజల్లోకి వెళ్తూ సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకుంటున్నాం. మీ మాదిరి పరదాల చాటున పరిపాలన చేయడం లేదు. మీరు ఓడిపోయి ఏడాది కాకుండానే అప్పుడే రౌడీలకు పరామర్శ పేరుతో రాజకీయం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు వేలాది మంది పోలీసులతో పరదాల చాటున యాత్రలు చేసిన జగన్మోహన్ రెడ్డికి.. ఇప్పుడు ప్రజా సమస్యలు, పాదయాత్ర గుర్తొచ్చిందా? నాడు మీరు తాడేపల్లి ప్యాలెస్‌లో ఉండి పాలన చేస్తే.. నేడు మేము ప్రజల వద్దకే వెళ్లి ప్రజా పాలన అందిస్తున్నాం. ఇప్పటికే చెర్లోపల్లి గ్రామంలో రూ. 40 లక్షలతో సీసీ రహదారులు ఏర్పాటు చేశాం. భవిష్యత్తులో మరో రూ.60లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడతాం. రాబోయే 4సంవత్సరాల కాలంలో చెర్లోపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి జనార్ధన్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## విశాఖ నగర ప్రజలెప్పుడూ టీడీపీ వైపే



- దేశంలోనే పెద్ద మొత్తంలో పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్
- ఐదేళ్ల వైసీపీ పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం ఏడాదిలోనే చేశాం
- విశాఖ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

విశాఖపట్నం (చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమాన్ని ఏడాదిలోనే చేశామని విశాఖ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గణబాబుతో కలిసిపాల్గొన్న మంత్రి డా.స్వామి ఇంటింటికి వెళ్లి ఏడాది కూటమి పాలన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి డా.స్వామి మాట్లాడుతూ....విశాఖ నగర ప్రజ ఆత్మీయత అనురాగం వెలకట్టలేనిదన్నారు. ఏ ఎన్నిక జరిగినా విశాఖ నగర ప్రజలెప్పుడు టీడీపీ వైపే నిలిచారన్నారు. రూ. 1000 పింఛన్ పెంచడానికి జగన్‌కి ఐదేళ్లుపట్టింది. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి పింఛన్లు పెంచింది. దేశంలోనే పెద్ద మొత్తంలో పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఇంట్లో ఎంత మంది పిల్లలు న్నా అందరికీ తల్లికి వందనం ఇచ్చాం. త్వరలో మహిళలకు ఉచితబస్సు సౌకర్యం, రైతులకు అన్నదాత సుఖీ భవ, నిరుద్యోగ యువతకు భృతి ఇస్తాం. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు సాగుతోంది. విశాఖలో యోగాంధ్ర కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మాండంగా సహక రించారు, ఉదయాన్నే వచ్చి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారని మంత్రి డా.స్వామి అన్నారు.

## తప్పుడు పోస్టులపై కఠిన చర్యలు

- విద్యార్థులు సోషల్ మీడియాపై అప్రమత్తంగా ఉండాలి
- హోం మంత్రి అనిత స్పష్టీకరణ



అనకాపల్లి (చైతన్యరథం): సోషల్ మీడియాలో అభ్యంతరకర, తప్పుడు పోస్టులు పెడితే, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. పిల్లలు సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలన్నారు. ఆడ, మగ అని తేడా ఉండకూడదని.. తల్లిదండ్రులు ఇద్దరిని సమానంగా చూడాలని ఉద్బోధించారు.

అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో శుక్రవారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హోం మంత్రి అనిత హాజరయ్యారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హోం మంత్రి అనిత సన్మానించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత ప్రసంగించారు. కనిపించే దేవత అమ్మ.. అమ్మను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని సూచించారు. విద్యను మించిన ఆస్తి లేదన్నారు. తాను ఒకప్పుడు టీచర్‌ని అని చెప్పడానికి గర్వంగా ఉంటుందని హోంమంత్రి అనిత ఉద్ఘాటించారు. మా నాన్న నాకు ఇచ్చిన ఆస్తి చదువు అని చెప్పారు.

ఇప్పుడు తమ ప్రభుత్వంలో ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని హోంమంత్రి అనిత తెలిపారు. ఒకప్పుడు ప్రైవేట్ స్కూల్‌లో మాత్రమే పేరెంట్ – టీచర్స్ మీటింగ్స్ జరిగేవని వెల్లడించారు. ఇప్పుడు ఏపీ వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పేరెంట్ – టీచర్స్ మీటింగ్స్ జరుగుతున్నాయని తెలిపారు. విద్యకు ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో, హాస్టల్స్‌లో సన్నబియ్యం ఉపయోగిస్తున్నామని తెలిపారు.

గత జగన్ పాలనలో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా ఏరులై పారేదని హోంమంత్రి అనిత ఆరోపించారు. గంజాయి కేసుల్లో పట్టుబడితే సంక్షేమ పథకాలు రద్దు చేస్తున్నామని ఉద్ఘాటించారు. గంజాయి మత్తులో పిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చుదామని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- అభివృద్ధి, సంక్షేమంతో సుపరిపాలన అందిస్తున్న సీఎం చంద్రబాబు
- బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత

పరిగి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమంతో కూడిన సుపరిపాలన అందించారని బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండలం పి నరసాపురం గ్రామంలో మంత్రి సవిత శుక్రవారం ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్, తల్లికి వందనం పథకాలు అందాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి వైసీపీ నేతలకు నిద్రపట్టక ఏదో రకంగా బురదజల్లే కార్యక్రమాలు చేపడుతున్నారని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నా మన్నారు. అదేవిధంగా అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించి పేదల కడుపు నింపుతు న్నామని, ఉచిత ఇసుక అంద జేశామని ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేశా మన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గోకులం షెడ్లు నిర్మిస్తూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని, త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామన్నారు. త్వరలో రైతులకు అన్న దాత సుఖీభవ పథకం అమలు చేస్తామని, అదేవిధంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కూడా కల్పిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామన్నారు. పింఛన్లు అందని అర్హులు ఉంటే వారికి కూడా త్వరలోనే అందజేస్తామని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



# జగన్ అబద్ధాలకు బ్రేకులేయాలి!

అబద్ధాలు, అభూతకల్పనలు, మోసాలు –జగన్‌రెడ్డి ప్రత్యేకత. వాటికి ఆయనే బ్రాండ్ అంబాసిడర్ కూడా. కూటమి ప్రభుత్వం జగన్మాయలు, అబద్ధాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టకుంటే ఏపీ భవిష్యత్ మరోసారి ప్రమాదంలో పడొచ్చు. జగన్నాటకాలతో జనాన్ని మరోసారి మాయ చెయ్యడానికి సిద్ధమయ్యాడు జగన్. అధికారం కోసం అర్రులుచాస్తున్న జగన్‌రెడ్డి.. ఏ గడ్డి కరవడానికైనా సిద్ధపడుతున్నాడు. విధ్వంస పాలనకు పాల్పడిన జగన్‌రెడ్డి, తన పాలన బ్రహ్మాండమని పబ్లిక్‌లో బుకాయించడానికీ వెనకాడటం లేదు. ఒకవైపు రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం సర్వశక్తులూ ఒడ్డుతుంది. వైసీపీ హయాంలో దగాపడిన ప్రజా జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా.. విలక్షణ సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టింది కూటమి ప్రభుత్వం. ఏపీ జనం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి చంద్రబాబు 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ముందుకెళ్తున్నారు. చంద్రబాబు సమర్ధ నాయకత్వంలో ఏపీలో అమలుచేస్తున్న పాలసీలు, విధానాలు రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతున్నాయి. ఈ వాస్తవాలు రాష్ట్ర ప్రజలకు కనిపిస్తున్నా.. వైసీపీ కళ్లకు కనిపించకపోవడం దురదృష్టకరం. అధికారంలో లేకున్నా.. రాష్ట్ర ప్రగతి అడుగు ముందుకు పడకుండా అడ్డుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.

ఏపీఎండీసీ జారీ చేసిన బాండ్లలో పెట్టుబడులు వద్దంటూ దాదాపు 200 దేశీయ, విదేశీ సంస్థలకు మెయిల్స్ పెట్టించి.. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకొంటున్నది వైసీపీ అధినేత జగన్‌రెడ్డి.. మాజీ ఆర్థిక మంత్రి బుగ్గనే అన్నది జగమెరిగిన సత్యం. రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతుంటే.. రాష్ట్రంనుంచి పరిశ్రమలు తరలిపోతున్నాయంటూ సొంత మీడియాలో కథనాలు రాయిస్తున్నదీ జగన్ ముఠానే!

రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) బాండ్ల జారీ ద్వారా రూ.9వేల కోట్ల రుణ సమీకరణకు ప్రభుత్వం నిర్ణయిస్తే.. ఆ బాండ్లను ఎవరూ కొనకుండా జగన్, బుగ్గన బృందాలు ఎలాంటి కుట్రలు పన్నారో ప్రభుత్వం గుర్తించింది. జర్మనీలో ఉద్యోగం చేసే వ్యక్తి ద్వారా బాండ్లు కొనొద్దంటూ ఇన్వెస్టర్లకు మెయిల్స్ పెట్టించిన కుట్ర ఎట్టకేలకు బయటపడింది. ఏపీఎండీసీ బాండ్ల జారీపై హైకోర్టులో పిల్ వేయించి.. విషయం కోర్టు పరిధిలో ఉంది కనుక.. పెట్టుబడులు పెట్టొద్దంటూ ఇన్వెస్టర్లకు మళ్లీ మెయిల్స్ పెట్టిందీ, కోర్టులో ఉండగా బాండ్ల జారీపై ప్రభుత్వం ముందుకెలా వెళుతుందని రోత పత్రికలో రాతలు రాయించిదీ.. జగన్ బృందాలేనన్నది బహిరంగ రహస్యం. ఇంత జరిగిన తరువాత కూడా బుగ్గన ప్రెస్‌మీట్లు, జగన్ ట్వీట్లు చేసి, మళ్లీ మళ్లీ ఇన్వెస్టర్లకు పంపించిన దురాగతాన్ని ఏమనాలి? జగనాసురుడి విశ్వప్రయత్నాలు విఫలమయ్యాయని చెప్పడానికి –చంద్రబాబు ప్రభుత్వంపై ఇన్వెస్టర్లు ప్రదర్శిస్తోన్న విశ్వాసమే నిలువెత్తు నిదర్శనం. చివరకు –ఏపీఎండీసీ బాండ్ల వ్యవహారం రాజ్యాంగ విరుద్ధమని, నిబంధనలకు వ్యతిరేకమని ప్రధాని, కేంద్ర ఆర్థిక మంత్రి, ఆర్‌బీఐ, సెబీ, ఇతర ఎక్స్ఛేంజీలకు ఫిర్యాదులు చేయించారు. ఇందులో నిబంధనల ఉల్లంఘన లేదని కేంద్రం, సెబీ, ఆర్‌బీఐ తేల్చిచెప్పిన తర్వాతే బాండ్ల ఇష్యూకి అనుమతి దొరకడం, రూ.9,000 కోట్ల రుణానికి క్లియరెన్స్‌లు రావడం –చంద్రబాబు సచ్ఛీలతకు నిదర్శనం కాకపోదు. గతంలో ఏపీఎండీసీ బాండ్ల జారీ ద్వారా రూ.7వేల కోట్లు అప్పు తెచ్చుకునేందుకు అనుమతిస్తూ వైసీపీ హయాంలో.. 2024 మార్చి 15న బుగ్గన జీవో 35 జారీ చేశారు. ఇప్పుడు అదే బాండ్ల జారీ ద్వారా రూ,9,000 కోట్లు రుణానికి కూటమి ప్రభుత్వం 2025 మార్చి 11న జీవో 32 ఇచ్చింది. అప్పుడు రాజ్యాంగ విరుద్ధం కానిది.. ఇప్పుడు రాజ్యాంగ వ్యతిరేకమెలా అవుతుందో వైకాపాసురులే సమాధానం చెప్పాలి.

ఇక –ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిపై జగన్ ముఠా పనిగట్టుకొని విష ప్రచారం చేస్తోంది. రాజధానిలో తాజాగా భూసమీకరణ చేపట్టాల్సిన గ్రామాలపై అక్కసు వెళ్లగక్కుతోంది. ఇటీవల 8 గ్రామాల్లో మలివిడత భూసమీకరణ చేపట్టాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడంతో.. దీనికి వ్యతిరేకంగా రాజధానిలో విషప్రచారానికి పాల్పడింది వైసీపీ. మైకులు పట్టుకుని మరీ.. భూసమీకరణకు రైతులు భూములివ్వొద్దని ప్రచారం చేశారంటే –వైసీపీ తెంపరితనం అర్థం చేసుకోవచ్చు. ఇలా.. అధికారం లేక తీవ్ర అసహనానికి గురవుతున్న జగన్ –ప్రగతిని అడ్డుకునే ప్రయత్నాలకు పదును పెడుతూనే ఉన్నాడు. జగన్‌రెడ్డి అబద్ధాల పట్ల కూటమి ప్రభుత్వం అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది. అబద్ధాన్ని అబద్ధమని విసుగులేకుండా చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. జగన్‌రెడ్డి తిరిగి అధికారంలోకి రావడానికి దేనికైనా సిద్ధపడుతున్నాడన్న విషయం అర్థమైనపుడు –ఉపేక్షించడం ఏపీకే ముప్పు. కుప్పంలో కాల్వలో కృత్రిమ గేట్లుపెట్టించి.. కృష్ణా జలాలను పరవళ్లు తొక్కించి మాయచేసిన మాయలోడు, పూర్తికాకమునుపే వెలిగొండ పాజెక్టును జాతికి అంకితంచేసి మహా మాయగాడి విషయంలో ప్రభుత్వం అప్రమత్తం కావడమే కాదు, ప్రజలూ తిరగబడాల్సిన సమయం ఆసన్నమైంది.

- నీరుకొండ ప్రసాద్



## ఎస్సీ యువతకు జర్మనీ భాషలో శిక్షణ

- విదేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తాం
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

అమరావతి(చైతన్యరథం): నర్సింగ్, జీఎన్ఎం చదివిన ఎస్సీ నిరుద్యోగ యువతకు జర్మనీ భాషలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్సీ యువతకు ఉపాధి కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. నర్సింగ్, జీఎన్ఎం చదివిన ఎస్సీ యువతకు ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జర్మనీ భాషలో ఉచిత శిక్షణ ఇవ్వ నున్నాం. మొదటి విడతలో 150 మందికి శిక్షణ ఇచ్చి అనంతరం వారికి జర్మనీలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. ఎస్సీల్లో చదువుకున్న ఏ ఒక్కరూ ఉద్యోగ, ఉపాధి లేమితో ఉండకూడదన్న దే సీఎం చంద్రబాబు లక్ష్యం. ఎస్సీలను ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా మరింత బలోపేతం చేసేందుకు సీఎం చంద్రబాబు పాటుపడుతున్నారని తెలిపారు.

# ఏపీలో జోరుగా సుపరిపాలనలో తొలి అడుగు



సర్వేపల్లిలో వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి



డోన్ నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి



పాణ్యం నియోజకవర్గంలో ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి



కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కన్నా



ఎమ్మిగనూరులో ఎంపీ టీజీ భరత్, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ప్రచారం



పరిగిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి సవిత



మడకశిరలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు



యర్రగొండపాలెంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి గొట్టిపాటి



విజయవాడలో కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పిస్తున్న శ్రేణులు



కొవ్వూరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



నెల్లూరు రూరల్‌లో నియోజకవర్గంలో ఇంటింటికి ప్రచారం చేస్తున్న కోటంరెడ్డి



విడవలూరు మండలంలో ఇంటింటి కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



విజయవాడ 40వ డివిజన్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బుద్దా వెంకన్న



కడపలో ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి



ముమ్మిడివరంలో ప్రచారం నిర్వహిస్తున్న దాట్ల సుబ్బరాజు



విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకుంటున్న పరిటాల శ్రీరాం



శ్రీశైలంలో ఇంటింటి ప్రచారం చేపడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి



హిందూపురంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ శ్రేణులు

# వైసీపీని ప్రజలు ఈడ్చి కొట్టినా బుద్ధి రాలేదు

- నిండు సభలో మహిళను దుర్భాషలాడిన ఫలితమే 11 సీట్లు
- వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలు దారుణం
- మండిపడ్డ రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం): నాడు నిండు సభలో నారా భువనేశ్వరీని అవమానించిన ఫలితమే 151 నుండి 11 సీట్లకు వైసీపీ పడిపోయిందని అయినా వైసీపీ నాయకుల్లో ఏమాత్రం మార్పు రాకపోవడం బాధాకరమని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. మహిళలను గౌరవించడం సామాజిక బాధ్యత.. మన సభ్యత, సంస్కారం. మన దేశ సంస్కృతిలో మహిళలను తల్లి, చెల్లి, ఆడబిడ్డలుగా చూస్తాం. వారిని గౌరవంగా చూడటం ప్రతి పౌరుడి విధి.. అయితే, ఈ స్థితిని వక్రంగా మార్చే విధంగా వైసీపీ నేతలు రోజుకోమారు హేయమైన వ్యాఖ్యలతో, అసభ్య పదజాలంతో మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారు. వైసీపీ నాయకులు సజ్జల రామకృష్ణారెడ్డి నుంచి జక్కంపూడి రాజా వరకు, మల్లాది విష్ణు నుంచి రోజా వరకు మహిళలపై చేసిన నీచమైన వ్యాఖ్యలను రాష్ట్రంలోని ప్రజలంతా చూసి అసహ్యంచికుంటున్నారని అన్నారు. ఇటీవల వైసీపీ నాయకుడు ప్రసన్నకుమార్‌రెడ్డి టీడీపీ మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై చేసిన అశ్లీల వ్యాఖ్యలు దుర్మార్గమని, ప్రసన్న వ్యాఖ్యలపై వైసీపీ అధినేత జగన్ స్పందించకపోవడం దారుణమన్నారు. ఇలాంటి వారిని సమాజం నుంచి తరిమేయాలని, జనావాసాల మధ్య తిరగడానికి అనర్హులన్నారు. సోదరి వరుసయ్యే మహిళపై ఇలా అసభ్యకరంగా మాట్లాడటం, మనుషులు చేసే పనులేనా అని నిలదీశారు. మహిళలను వేశ్యలతో పోల్చడం, అమరావతిని వేశ్యల రాజధానిగా ముద్ర వేసేలా వ్యాఖ్యలు చేయడం, ప్రజాస్వామ్యంలో ఆడవారి పాత్రను కించపరిచే విధంగా మాట్లాడటం పూర్తిగా అసహ్యకరమైన వ్యవహారమే. ఇవన్నీ జగన్‌రెడ్డి ప్రోత్సాహంతోనే జరుగుతున్నాయని స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఇలాంటి క్రూర మృగాలను ఏమాత్రం సహించబోదని, మహిళల గౌరవాన్ని దెబ్బతీసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

- ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం (చైతన్యరథం): నియోజకవర్గంలో ప్రజలు వారి సమస్యలను నేరుగా తమ దృష్టికి తెస్తే సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. శుక్రవారం విశాఖ ఏ కాలనీ పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. శ్రీకాకుళం, గార శ్రీకాకుళ పట్టణంలోని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులు సంప్రదించి సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వములో ప్రజా సమస్యలకే పెద్దపీట వేస్తున్నామని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా వారి సమస్యలను తెలపవచ్చని ఆయన తెలిపారు. సమస్యలు పరిష్కరించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఈ ప్రజా దర్బార్‌కు అధిక సంఖ్యలో మహిళలు ప్రజల వచ్చి సమస్యలపై వినతలు అందజేశారు.

# వికాశంవైపు ఏపీ పయనం : ఎమ్మెల్సీ పేరాబత్తుల

రాజోలు (చైతన్య రథం): విధ్వంసానికి గురైన ఏపీ.. సీఎం చంద్రబాబు సారథ్యంలో వికాశంవైపు అడుగులేస్తోందని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన విజయాలను ప్రజలకు చాటి చెబుదామని పిలుపునిచ్చారు. రాజోలు మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్సీ రాజశేఖర్ నిర్వహించారు. మండల పరిధిలోని బూత్ కన్వీనర్లకు శిక్షణ అనంతరం పట్టణంలో ప్రభుత్వ పథకాలను ఇంటింట ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాలు సరిగ్గా అందుతున్నాయో లేదో ఆరా తీస్తూనే.. చంద్రబాబు అధికారంలోకి రాగానే –వృద్ధాప్య పింఛను, తల్లికి వందనం, మహిళలకు దీపం –2లాంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం అమలవుతుందని, ఆగస్ట్ 15నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి రానుందన్నారు. సూపర్ సిక్స్ అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాజశేఖర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో గోదావరి డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, తెలుగుదేశం మీడియా కోఆర్డినేటర్ బోళ్ల సతీష్ బాబు, టీడీపీ నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి బత్తుల రాము, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి



- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు
- కూటమి పాలన పట్ల ప్రజల్లో సంతృప్తి
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్... మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం (చైతన్యరథం): సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు పథకం ఆగస్టు 15వ తేదీ నుంచి అమలు కానుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. స్థానిక 9వ డివిజన్‌లో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్... మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణుగోపాలరాయుడు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, నాయకులు దొండపాటి సత్యంబాబు, వర్రే శ్రీనివాస్, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకి రామయ్య, మొకమాటి సత్యనారాయణ తదితరులతో కలిసి మాజీ కార్పొరేటర్, డివిజన్ ఇన్‌ఛార్జ్ కోసూరి చండీప్రియ పర్యవేక్షణలో ఇంటింటికీ వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందచేసి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సత్వరం పరిష్కారం చేయాలని కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర పథకాలపై ఆరా తీశారు. ఏడాదిలో ఏపీ ప్రభుత్వం సాధించిన విజయాలు.. రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్‌లో ఫోటో అప్‌లోడ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో పులివెందుల పులిగా పిలిపించుకున్న జగన్ క్రూరమైన పరిపాలనకు ప్రజలు భీతి చెందారని ఆయన అన్నారు. తన పాలన నచ్చితేనే ఓట్లు వేయాలని ఎన్నికల్లో ప్రజలతో జగన్ అన్నారని, పాలన నచ్చలేదని ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేశారని అయినా బుద్ధి రాలేదని మండిపడ్డారు. జగన్ ఏదో చేద్దామను కుంటాడు... కాని ఆచరణలో అది చేయలేడని ఆయన విమర్శించారు. వైసీపీ పాలనలో అమర్ రాజా సంస్థను రాష్ట్రం నుంచి తరిమేశాడని, కియా కార్ల పరిశ్రమకు ఆటంకాలు కలిగించాడని, కమీషన్ల కోసం కక్కుర్తి పడి పరిశ్రమలు రాకుండా చేశాడని ధ్వజమెత్తారు. ఏపీని సువర్ణాంధ్రగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన చెప్పారు. జగన్ ఇప్పటికీ మారలేదని రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అరాచకం సృష్టించాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని, పెద్ద సైకోతో పాటు ఎక్కడికక్కడ పిల్ల సైకోలు తయారయ్యారని ఆయన మండిపడ్డారు. జగన్ ఇలాగే ఉంటే వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఒకటి రెండు సీట్లు మాత్రమే వస్తాయని ఆయన అన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- అభివృద్ధి సంక్షేమంతో సుపరిపాలన వనమాడి కొండబాబు



కాకినాడ (చైతన్యరథం): ఏడాది కాలంలో ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతో సుపరిపాలన అందించడం జరిగిందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కొండబాబు శుక్రవారం స్థానిక 13, 23 డివిజన్లో పర్యటించి ప్రభుత్వ సంక్షేమం పథకాలను వివరిస్తూ స్థానిక ప్రజలకు కరపత్రాలను అందజేసి ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్ పెంపు, తల్లికి వందనం, డబ్బులు పడ్డాయ అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... ప్రజా సంక్షేమ అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఇచ్చిన ప్రతి హామీలన్నీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి వైసిపి పార్టీ ఏదో రకంగా బురదజల్లే కార్యక్రమాలు చేపడుతున్నారని, మెగా డీఎస్సీ, అన్నా క్యాంటీన్ ద్వారా పేదల కడుపు నింపుతున్నామని, ఉచిత ఇసుక అందజేశామని, ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారని, అదే విధంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కూడా త్వరలోనే కల్పిస్తామన్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి హౌసింగ్ రుణాలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఒమ్మి బాలాజీ, గెద్దం పూర్ణచంద్రశేఖర్, గాదే శివరామకృష్ణ, చింతలపూడి రవి, రాళ్లపూడి ప్రకాష్, జహీరుల్లా ఖాన్, మేడిశెట్టి బుజ్జి, బలసాడి రంగారావు, గండిబోగుల వీర వెంకట గంగాధర్ రావు, కనితి నాగలక్ష్మి, ఎలమంచిలి శ్రీనివాస్ యాదవ్, సురుకుర్తి సాయి, నిద్రబింగి సత్తిబాబు, అయినవిల్లి పద్మ, పరిమి వీరభద్రరావు, గుదే రాంబాబు, పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.231 కోట్ల ఉపాధి బిల్లు మంజూరుకు మార్గం సుగమం

- సీఎం.. డిప్యూటీ సీఎం, కేంద్రమంత్రికి 'వీరంకి -మొవ్వా' కృతజ్ఞతలు.



విజయవాడ (చైతన్యరథం): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం బకాయిల విడుదలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, ఈ క్రమంలో పెండింగ్‌లో ఉన్న రూ.231 కోట్ల ఉపాధి హామీ పథకం పెండింగ్ బిల్లుల విడుదలకు మార్గం సుగమం అయ్యిందని, రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు గతంలో రూ.100 కోట్లు విడుదల చేయగా, పెండింగ్లో ఉన్న మరో రూ.231 కోట్లు విడుదలకు కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఉపాధి హామీ మండలి కౌన్సిల్ మాజీ సభ్యులు వీరంకి వెంకట గురుమూర్తి, మాజీ సభ్యురాలు మొవ్వా లక్ష్మీ సుభాషిణిలు శుక్రవారం ఓ సంయుక్త ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం పెండింగ్ బిల్లుల సాధనలో సహకరించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 2014-19 మధ్యకాలంకి సంబంధించి ఉపాధి హామీ పథకం పెండింగ్ బకాయిల విడుదలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం శుభ పరిణామమని, 2020 సెప్టెంబర్ నెలలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నందు నరేగా గ్రీవెన్స్ సెల్ ప్రారంభించి కార్యకర్తల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వారికి బిల్లులు విడుదలకు సహకరించాలని, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర నాయకత్వంలో మమ్మల్ని సభ్యులుగా నియమించి, ప్రతిపక్షంలో ఉండి హైకోర్టు వారి సహకారంతో కోర్టు ద్వారా సుమారుగా 4000 కోట్ల రూపాయలను బాధితులకు అందేలాగా ఈ గ్రీవెన్స్ సెల్ నుంచి సహాయ సహకారాలు అందించామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పటికి 2014-19 మధ్యకాలంలో సిక్స్ పర్సెంట్ 21 శాతం మోర్ దెన్ 21శాతం క్యాటగిరీలకు సంబంధించి విభాగాలకు సుమారు 331 కోట్ల రూపాయలు బకాయిలున్నాయన్నారు. ఎటువంటి కోర్టు కేసులు, విజిలెన్స్ ఎంక్వయిరీలు లేకుండా 331 కోట్ల రూపాయల పెండింగ్ నిధులు విడుదల చేయాలని కూటమి ప్రభుత్వం గత మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపిందని, 231 కోట్ల రూపాయలు విడుదలకు అవకాశం లేకుండా గత ప్రభుత్వం కుట్ర పన్ని అడ్డుకోవడంతో కూటమి ప్రభుత్వం తొలిదశలో రూ.100 కోట్లు మాత్రమే విడుదల చేసిందని, నాడు హైకోర్టును ఆశ్రయించి, బిల్లుల మంజూరుకు అనుకూల తీర్పు తెచ్చుకున్నా, నాటి వైసిపి ప్రభుత్వం కేంద్రానికి తప్పుడు నివేదికలు పంపి నిధులు విడుదల కాకుండా అడ్డుకుందని మండిపడ్డారు. నాటి వైసీపీ ప్రభుత్వ వికృత చర్యల వల్ల ఉపాధి హామీ పనులు చేపట్టిన వేలాదిమంది అప్పుల ఊబిలో కూలిపోయారని, 50 మంది పైగా ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం బకాయిలపై దృష్టి సారించి నిధుల విడుదలకు ప్రయత్నం చేయగా 3,50,000 పనులకు క్లోజ్ పెట్టడం వల్ల నిధులు విడుదల చేయడానికి అవకాశం లేని పరిస్థితి ఏర్పడిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేంద్రంతో సంప్రదింపులు జరిపి అనుమతులు పొందగలిగామన్నారు.


# ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురండి

- తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులు మీద ఉందని టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. ప్రతిరోజు 25 నుంచి 30 గృహాలను సందర్శించి ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన పనులను అలాగేమీ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వారికి తెలియజేసి, ఇంకా వారి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని నోట్ చేసుకొని నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. శుక్రవారం నియోజకవర్గంలోని చుండూరు మండలం, దుండిపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి పాంప్లెట్ రూపంలో అందజేశారు. వివరాలను టీడీపీ యాప్‌లో అప్డేట్ చేశారు. అనంతరం వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారాని కృషి : వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): గతేడాది వరదల కారణంగా పమిడిముక్కల మండలం వెల్పూరు గ్రామంలో కూలిపోయిన వంతెనను అతి తక్కువ సమయంలో నిర్మాణం పూర్తి చేయడం సంతోషంగా ఉందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా వ్యాఖ్యానించారు. శుక్రవారం వేల్పూరు గ్రామంలో నిర్మించిన వంతెనను ఆయన ప్రారంభించారు. అనంతరం వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ... వరదల కారణంగా వేల్పూరి వంతెన కూలిపోవడంతో చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా నిధులు సమకూర్చడం జరిగిందన్నారు. మాది మంచి ప్రభుత్వం, బాధ్యత కలిగిన ప్రభుత్వం కాబట్టి రూ.93 లక్షల వ్యయంతో వేల్పూరి వంతెనను నిర్మించామని అడిగి వెంటనే నిధులు విడుదల చేసి వంతెన నిర్మాణానికి సహకరించిన ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు తాను కృషి చేస్తున్నానని వర్ల పల్లెనిద్ర, పల్లె బాట వంటి కార్యక్రమాలతో నిత్యం ప్రజలతో మమేకమౌతున్నానని అన్నారు.

# విజయవాడలో ఆర్యవైశ్య వెల్ఫేర్ చైర్మన్ డూండి రాకేష్ ఇంటింటి ప్రచారం

విజయవాడ (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలోని 44వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ 44వ డివిజన్ స్థానిక సితార సెంటర్, లేబర్ కాలనీ మసీద్ రోడ్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు కుక్కల బెడద ఉందని చెప్పడంతో మున్సిపల్ కమీషనర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో ప్రజాదర్బార్



వినుకొండ (చైతన్యరథం): పట్టణంలో ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వినతులు స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా చీఫ్ విప్‌కి తెలియజేయడంతో, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా దర్బార్‌కు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## సీఎం.ఆర్.ఎఫ్ సాయం లక్షలాది పేదకుటుంబాల్లో వెలుగులు నింపుతోంది : ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ.ఎమ్.ఆర్.ఎఫ్) సాయం లక్షలాది పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతోందని, ప్రాణాంతక వ్యాధులతో బాధపడేవారికి నాణ్యమైన వైద్యసేవలు అందిస్తోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శుక్రవారం ఆయన తన నివాసంలో పలువురు లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 54 మందికి మొత్తం రూ.35.17లక్షల విలువైన చెక్కుల్ని అందించిన అనంతరం ప్రత్తిపాటి వారితో మాట్లాడారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండేవారు అనారోగ్యసమస్యలతో మంచం పడితే, ఆ కుటుంబాలు దిక్కుతోచని స్థితికి చేరుకుంటాయన్న ప్రత్తిపాటి, పేదల కన్నీళ్లు, కష్టాలు తెలిసిన వ్యక్తి కనుకే ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎం.ఆర్.ఎఫ్ సాయంతో వారిని ఆదుకుంటున్నారని అన్నారు. జగన్ తాను ముఖ్యమంత్రి కాగానే సీఎం.ఆర్.ఎఫ్ పంపిణీని నిలిపేసి, పేదల ఉసురుపోసుకున్నాడని ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యమంత్రి సహాయనిధి సొమ్మును కూడా పేదలకు ఇవ్వడానికి జగన్‌కు మనసు రాకపోవడం నిజంగా దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమలా రవి, మద్దిబోయిన శివ, గ్రామ, వార్డు వివిధ హెూదాలలో నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ



నరసరావుపేట (చైతన్యరథం): పట్టణ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని స్టానిక 31,32 వార్డులలో ఏర్పాటు చేసిన సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. వార్డుకు వచ్చిన ఎమ్మెల్యేను వార్డు నాయకులు ఘనంగా ఆహ్వానించారు. స్థానిక వినాయకుని గుడి జెండా చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వార్డు నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు, సచివాలయలాల సిబ్బంది పనితీరు అడిగారు తెలుసుకున్న ఆయన... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమలను వివరించారు. విద్య వ్యవస్థలో మంత్రి లోకేష్ తీసుకోవచ్చిన పలు అంశాలను వివరించారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరు చదువుకోవాలనే ఆశయంతో పిల్లలందరికి తల్లికి వందనం అందించారని తెలిపారు. ఎటువంటి సమస్యలున్నా... తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానని చదలవాడ అరవిందబాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాజీ మున్సిపల్ చైర్మన్ నాగవరపు సుబ్బరాయ గుప్త పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టుపల్లి సత్యనారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్ పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి రవీంద్ర అబ్దుల్ గఫార్ బీజేపీ సమన్వయకర్త రంగిశెట్టి రామకృష్ణ మన్నన్ షరీఫ్ టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## గుండె గుండెకు ఆరోగ్య భద్రత : ఎమ్మెల్యే నసీర్

●సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు ఆపన్నహస్తం

●30 మందికి రూ.33 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



గుంటూరు (చైతన్యరథం): గుండె గుండెకు ఆరోగ్య భరోసా దొరికింది. అనారోగ్యంతో ఆస్పత్రి పాలైన అభాగ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆపన్న హస్తం తోడై నిలిచింది. అనుకోని ఆపద చుట్టుముడితే సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ రూపంలో తమ కష్టం తీరిందనే ఓదార్పు ప్రతి గుమ్మాన్ని తాకింది. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ నిధి పేదలకు పెన్నిధిగా మారింది. నియోజకవర్గంలో గురువారం స్థానిక శాసనసభ్యుల వారి కార్యాలయంలో 30 మందికి రూ.32,45,601 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే నసీర్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని ప్రాణదీపమై సీఎం రిలీఫ్ ఫండ్ కాపాడుతోందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తోందని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నిరుపేదల ఆరోగ్యాన్ని కాపాడుతున్నందుకు సంతోషంగా ఉందని చెప్పారు. జూలై నెలలో ఎల్ ఓసీల ద్వారా పేద ప్రజల ఆరోగ్యానికి రూ.70,84,174 మంజూరు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ తమ కుటుంబాలు సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ కు రుణపడి ఉంటాయని అన్నారు. అడిగిన వెంటనే దేవుడిలా తమకు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు ఇప్పించారని ఈ సందర్భంగా ఉద్వేగంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## విద్యా విప్లవానికి నాంది పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0

●ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్

జగ్గయ్యపేట (చైతన్యరథం): మండలంలోని గండ్రాయి చిల్లకల్లు గ్రామ పరిధిలో ఉన్న జిల్లా మరియు మండల పరిషత్తు పాఠశాలల నందు మెగా పీటీఎం(2.0) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ కార్యక్రమాన్ని “విద్యా విప్లవం”గా అభివర్ణిస్తూ, భవిష్యత్ తరం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. విద్యను అందరికీ సమానంగా అందించే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రణాళికలు పల్లె ప్రజల ఆశలను నిజం చేస్తున్నాయని తెలియజేశారు. ఇప్పటి వరకు పాఠశాల అంటే ఓ బడిగా మాత్రమే భావించారు. కానీ ఈ రోజు, గండ్రాయి చిల్లకల్లు పాఠశాలలు విజ్ఞాన మందిరాలుగా మారుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చూపిన చొరవ కారణంగానే నేడు గ్రామీణ ప్రాంతాల్లోనూ డిజిటల్ ల్యాబ్‌లు, స్కిల్ సెంటర్లు ఏర్పాటైయ్యాయి అని అన్నారు. నారా లోకేష్ ఈ రాష్ట్ర యువతకు మార్గదర్శకుడిగా నిలిచారని, రాష్ట్ర వ్యాప్తంగా 60,000 పైగా పాఠశాలల్లో మెగా పీటీఎం 2.0 జరగడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఒక్క అధికార చర్య కాదు... ఇది లోకేష్ దృఢ సంకల్పానికి నిదర్శనం. తాను యువ నాయకుడిగా కాకుండా... విద్యా మార్గదర్శిగా లోకేష్ నిలిచారని అన్నారు. ఏ ఒక్క విద్యార్థి కూడా వెనుకబడి పోకూడదన్న ఆయన లక్ష్యం, ఈ ప్రభుత్వ విద్యా విధానానికి ప్రాణంగా మారింది అని ఆయన నాయకత్వాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షుడు కట్టా వెంకట నరసింహారావు, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారి ప్రసాద్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం సీనియర్ నాయకులు రావూరి శ్రీనివాసరావు, చిలకలు మాజీ సర్పంచ్ డేవిడ్, ఎంఈఓ చిట్టిబాబు, గండ్రాయి, చిలకల్లు గ్రామ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామనాయకులు పాల్గొన్నారు.



## కూటమి రాకతో గ్రామాల్లో సుపరిపాలన : వెనిగండ్ల రాము

●గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరులో పర్యటించిన కొనకళ్ల నారాయణ, రావి వెంకటేశ్వరరావు



గుడ్లవల్లేరు (చైతన్యరథం): ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టేసిందని... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే తిరిగి అభివృద్ధిని పరుగులు పెట్టించిందని, గ్రామాలకు సుపరిపాలన అందుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణరావు అన్నారు. గుడ్లవల్లేరు మండలంలో ఎమ్మెల్యే రాము, ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల, ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. మండలంలోని వడ్లమన్నాడు, రెడ్డిపాలెం, వేమవరం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని నాయకులు నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికి వెళుతూ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడిన ఎమ్మెల్యే రాము, కొనకళ్ళ,రావి సంక్షేమ పథకాల అమలులో సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుంటూ.... ఏడాది పాలలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమం మరియు చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రాము పలు సమస్యల పరిష్కారానికి సంబంధించిన శాఖల అధికారులకు ఫోన్లు చేసి తక్షణ చర్యలు తీసుకున్నారు. ఇతర సమస్యలను కూడా త్వరగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ప్రజలకు ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా వస్తున్న ఎమ్మెల్యే రాము, కొనకళ్ళ, రావికు గ్రామ గ్రామాన ప్రజలు మంగళహారతులు, పూలమాలలతో ఘన స్వాగతం పలుకుతున్నారు.పర్యటనలో కూటమి శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా గ్రామాల్లోని వంగవీటి మోహనరంగా, ఎన్టీఆర్ మహనీయుల విగ్రహాలకు నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము, కొనకల నారాయణరావు మాట్లాడుతూ.... కూటమి ఏడాది పాలనలో రాష్ట్రంలోని గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ఒక గుడివాడ నియోజకవర్గంలోని రెండు దశాబ్దాలుగా రోడ్ల ముఖం చూడనీ అనేక గ్రామాల్లో సిసి రోడ్లు వేసామన్నారు. ముఖ్యంగ రైతాంగ సమస్యలను దృష్టిలో ఉంచుకొని జిల్లావ్యాప్తంగా పంట కాలువలు, ఇరిగేషన్ డ్రైన్లను ఆధునికరించి సకాలంలో రైతులకు సాగునీరు అందేలా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ప్రజల మంచి కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు కూటమి ప్రభుత్వం నిరంతరం కష్టపడుతుంటే, మరోవైపు పరామర్శల పేరుతో మాజీ సీఎం జగన్ అలజడులు సృష్టించడం దారుణమని, పదేపదే విధ్వంసాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం దుర్మార్గమని ఖండించారు.

# ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు

**నెల్లూరును స్మార్ట్ సిటీగా మార్చడమే లక్ష్యం**
**మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**
**13 హైస్కూళ్ల ఆధునీకరణకు ప్రణాళిక**

నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో కార్పొరేషన్ అధికారులు, సిటీ టీడీపీ నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడారు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అటు సంక్షేమం ఇటు అభివృద్ధిని సమపాళ్లలలో కూటమి ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. నెల్లూరు కార్పొరేషన్లోనే 830 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. డ్రైన్లల్లో పూడికతీత పనులు



చేపట్టామన్నారు. అక్టోబర్ ఒకటో తేదీ నాటికి పనులన్నీ ప్రారంభమవుతాయన్నారు. అమృత్ స్కీం కింద ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయిలు అందిస్తామని మంత్రి చెప్పారు. ఏడాదిలోపు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు కూడా పూర్తి చేస్తామని వెల్లడించారు. నగరంలోని 13 హైస్కూళ్లను డిసెంబర్ కల్లా వీఆర్సీ తరహాలోనే ఆధునికరిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. 9వ డివిజన్లో 22 ఎకరాల్లో మార్కెట్ ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా అల్లీపురం డంపింగ్ యార్డ్‌లో అన్ని హంగులతో పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. పినాకినిలో వాటర్ స్పోర్ట్స్‌కి ప్లాన్ చేస్తున్నామన్నారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే తిరిగి తీసుకుంటామని హెచ్చరించారు. సమీక్షలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డీ, టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.



రాయచోటిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజల మధ్యలోనే ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఇచ్చిన అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## నెల్లూరు రూరల్‌లో ఇంటింటికీ టీడీపీ

**పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి**

నెల్లూరు రూరల్, (చైతన్యరథం): 28 డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ఘనంగా ప్రారంభమయింది. నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నేత గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని న్యూ మిలిటరీ కాలనీ నుంచి ప్రారంభించారు. సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి, వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు.

# చెప్పింది చేసి చూపిస్తాం

**ఎరిక్సన్‌బాబు ఓటమి బాధకలిగించింది, మంత్రి గొట్టిపాటి**

ఎర్రగొండపాలెం,( చైతన్యరథం): పుల్లలచెరువు మండలం ఐటీవరం గ్రామంలో జరిగిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన, ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతోపాటు ఎమ్మెల్యేలు ముత్తుముల అశోక్ రెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జి ఎరిక్సన్‌బాబు, దర్శి ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బ్రహ్మం చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎరిక్షన్ బాబు కష్టపడి తిరిగి ఈ ప్రాంతంలో స్వల్పంగా ఓడిపోవటం



చాలా బాధేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మంచి మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తాము కూడా ఎరిక్సన్ బాబుకి అన్ని విధాలా సహకరిస్తామని తెలియజేసారు. ఈ ప్రాంతంలో చెంచులకు కరెంటు ఇచ్చి వారి ఇళ్లలో వెలుగులు నింపామన్నారు. ఐటీవరం గ్రామంలో నాలుగు కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న సబ్ స్టేషన్ ను 6 నెలలలో పూర్తి చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వలో శంకుస్థాపన చేసి గాలికి వదిలేసినా 220 కేవీ సబ్ స్టేషన్ కూడా పూర్తి చేస్తామన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, డీసీఎం పవన్ కళ్యాణ్ ఎలక్షన్‌కి ముందు చెప్పామో ఆ కార్యక్రమాలన్నీ కూడా తప్పకుండా నెరవేరుస్తామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీ పెట్టిన తొమ్మిది నెలలోనే అధికారంలోకి తీసుకువచ్చిన ఏకైక నాయకుడని, అయన ప్రవేశపెట్టిన పథకాలు ఇంకా తీసేయకుండా కొనసాగిస్తున్నారంటే అది ఎన్టీఆర్ దూరదృష్టి అని అన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం ఊరు నడిబొట్టున అయన విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నాము అంటే అది రామారావు ప్రజలకు చేసిన మేలు అని తెలియజేసారు.



# వైసీపీకి భారీగా ఎదురుదెబ్బ

**టీడీపీలోకి జడ్పీ వైస్ ఛైర్పర్సన్ విజయలక్ష్మి, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో చేరిక**

నెల్లూరు, (చైతన్యరథం): ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగిలింది జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఇందుకూరుపేట జడ్పీటీసీ శ్రీహరికోట విజయలక్ష్మి ఆమె భర్త దాదాపు 1000 మంది కార్యకర్తలతో తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ వైసీపీలో ఇమడలేక తెలుగుదేశం పార్టీలో చేరారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ వారికి కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ తెలుగుదేశంలో కార్యకర్తలకు సముచిత గౌరవం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై వైసీపీ మాజీ ఎంఎల్ఏ ప్రసన్న కుమార్ రెడ్డి నోరు పారేసుకుంటే టీడీపీ అధినాయకత్వం అంతా ఆమెకు అండగా నిలిచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భార్య భారతి పై కొందరు కామెంట్స్ చేస్తే చంద్రబాబు ఖండించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. శ్రీహరికోట ప్రసాద్ కుటుంబం గత ఎన్నికల్లో వైసీపీకి ఎంతో కష్టపడి పని చేసిందన్నారు. ఒక మహిళ ఎమ్మెల్యే పై వ్యక్తిగత విమర్శలు చేసిన వైసీపీ పార్టీ నాయకుల ప్రవర్తన నచ్చకే టీడీపీలో చేరుతున్నారని వివరించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తనకు మద్దతుగా కొండంత అండగా పలువురు వైసీపీ మహిళా నేతలు ఆ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి, భర్త ప్రసాద్ ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఇందుకూరుపేట జడ్పీటీసీ, ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీహరికోట విజయలక్ష్మి, భర్త, మాజీ ఎంపీటీసీ ప్రసాద్ మాట్లాడుతూ మహిళా శాసనసభ్యురాలు అన్న గౌరవం కూడా లేకుండా సభ్యత సంస్కారాలు మరిచి ప్రసన్న మాట్లాడిన మాటలకు నిరసనగా తాము ప్రశాంతమ్మ వద్దకు వచ్చామన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఆధ్వర్యంలో కలిసికట్టుగా పనిచేస్తామని స్పష్టం చేశారు. తనది అమ్ముడుపోయే చరిత్ర కాదన్నారు. గతంలో టీడీపీ నుంచి సర్పంచులు ఎంపీటీసీలను వైసీపీలోకి తీసుకున్నప్పుడు ఎంతిచ్చి కొన్నారో ప్రసన్న సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి టీడీపీ నేతలు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, పార్టీ అబ్జర్వర్ పుల్లారెడ్డి, ఇందుకూరుపేట మండలాధ్యక్షుడు పవన్ రెడ్డి, ముఖ్య నేతలు పాల్గొన్నారు.



# వైసీపీ కక్ష పూరిత చర్యలకు కేంద్రం చెక్

నెల్లూరు, (చైతన్యరథం): ఉపాధి నిధుల సాధనలో సహకరించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్య,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కుఎమ్మెల్సీ, ఉపాధి హామీ పెండింగ్ నిధుల సాధన కమిటీ సమన్వయకర్త బీద రవిచంద్ర ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నరేగా కమిటీ సభ్యులు గురుమూర్తి, సుభాషిణి, స్వర్గీయ పేరయ్య కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. 2014-19 మధ్యకాలంకి సంబంధించి ఉపాధి హామీ పథకం పెండింగ్ బకాయిల విడుదలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం శుభ పరిణామమన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనుల బిల్లులు మంజూరు కాకుండా తదనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా నిలిపివేసిందన్నారు. ఎటువంటి కోర్టు కేసులు, విజిలెన్స్ ఎంక్వయిరీలు లేకుండా 331 కోట్ల రూపాయల పెండింగ్ నిధులు విడుదల చేయాలని కూటమి ప్రభుత్వం గత



మంత్రిమండలిలో ఆమోదం తెలిపిందన్నారు. 231 కోట్ల రూపాయలు విడుదలకు అవకాశం లేకుండా గత ప్రభుత్వం కుట్ర పన్ని అడ్డుకోవడంతో కూటమి ప్రభుత్వం తొలి దశలో 100 కోట్లు మాత్రమే విడుదల చేసిందన్నారు. నాడు హైకోర్టును ఆశ్రయించి, బిల్లుల మంజూరు కు అనుకూల తీర్పు తెచ్చుకున్నా, అప్పటి వైసీపీ ప్రభుత్వం కేంద్రానికి తప్పుడు నివేదికలు పంపి అడ్డుకుందన్నారు. వైసీపీ ప్రభుత్వ వికృత చర్యల వల్ల ఉపాధి హామీ పనులు చేపట్టిన వేలాదిమంది అప్పుల ఊబిలో కూలిపోయారన్నారు. మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం బకాయిలపై దృష్టి సారించి నిధుల విడుదలకు ప్రయత్నం చేయగా అప్పటికే మరుగునపడిన 4,22,633 పనులలో 3,52,788 పనుల బిల్లుల విడుదలకు కేంద్రం సమ్మతించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బిల్లుల మంజూరు కోసం కేంద్రంతో సంప్రదింపులు జరుపుతూ ఇప్పటికి అనుమతులు పొందగలిగామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తుల మేరకు కొన్ని రోజుల క్రితం జరుగుతున్న పనులకు 100 కోట్ల పెండింగ్ ఉపాధి నిధులను విడుదల చేసిందన్నారు. నిలిచిపోయిన పనులకు మరి కొన్ని రోజుల్లోమరో 231 కోట్ల నిధులు విడుదల కానున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులకు మ్యాచింగ్ గ్రాంటుగా ఇవ్వాల్సిన 221 కోట్ల నిధులను త్వరలో విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో సాధించిన ఈ నిధుల మంజూరు విజయంతో "కక్ష సాధింపు చర్యలు" ఎల్లకాలం సాగవని మరోసారి రుజువయిందన్నారు.

# గండికోట పునరావాస ప్రాంతానికి తాగునీటి పైపులైన్

**పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి**

**పాల్గొన్న బీటెక్ రవి, నియోజవర్గ టీడీపీ ఇన్చార్జి భూపేష్‌రెడ్డి**

జమ్మలమడుగు, (చైతన్యరథం): కొండాపురం మండలం ఏటూరు చిత్రావతి బ్రిడ్జ్ సమీపంలో కొండాపురం మండలంలోని గండికోట ముంపుగ్రామాల పునరావాస కేంద్రాలకు చిత్రావతి నది నుండి త్రాగునీటి అవసరాలకోసం ఆర్‌ఆర్ గ్రాంట్ సుమారు 7.16 కోట్ల రూపాయల వయ్యంతో నూతన పైపు లైన్ పనులు



ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి టెంకాయ కొట్టి శ్రీకారం చుట్టారు. అక్కడే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం కింద మండల రైతులకి సొయాబీన్, రాగి, జొన్న, కంది విత్తనాలు జమ్మలమడుగు పంపిణీ చేశారు. జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి, మండల ఇంచార్జ్ శివనారాయణ రెడ్డి, జిల్లా, మండల, సచివాలయ అధికారులు,మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# కార్యకర్త కోసం తల్లడిల్లిన ఎమ్మెల్యే సిందూర, మాజీమంత్రి పల్లె

పుట్టపర్తి, (చైతన్యరథం): నియోజకవర్గం బుక్కపట్నం ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రరెడ్డి సూపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వెల్లడించారు. ఎస్సీ కాలనీలో ఇంటింటికి తిరుగుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని మాజీ ఎంపీటీసీ గంగన్న ఇంటికి ఆహ్వానించారు. ఎమ్మెల్యే ఇంటికి వచ్చిందనే ఆనందంతో గంగన్న కుటుంబ సభ్యులు ఆనందపడ్డారు. అక్కడినుంచి కాలనీలో కొన్ని ఇళ్ల వద్దకు




ఇంటింటికి కార్యక్రమానికి వెళ్లిన అరగంటలోనే మాజీ ఎంపీటీసీ గంగన్న ఒక్కసారిగా ఇంట్లోనే కుప్పకూలారని తెలిసి కార్యక్రమాన్ని మధ్యలోనే ఆపేశారు. తీవ్ర అస్వస్థకు గురైన గంగన్న ఎమ్మెల్యే సొంత వాహనంలోనే పుట్టపర్తి ఆసుపత్రికి హుటాహుటిన తీసుకెళ్లారు. గంగన్న గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు పేర్కొనడంతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఒక్క సారిగా తీవ్ర విషాదానికి గురయ్యారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే వెంటనే పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి, తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యాలయానికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. గంగన్న కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండి పార్టీ తరపున,ప్రభుత్వం తరపున ఆదుకునేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు బుక్కపట్నం మండల నాయకులు టీడీపీ కన్వీనర్ మల్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు అప్ప స్వామి, గంగాధర్, యశోద రాయుడు, మంజు, సాయి, మహేష్, సుధీర్ , రామాంజినేయులు, లావణ్య, భాగ్య, నారాయణస్వామి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మహిళలంటే గిట్టని దిగజారుడు నేత జగన్‌రెడ్డి

**విరుచుకుపడిన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు**



మడకశిర, (చైతన్యరథం): మాజీ సీఎం జగన్‌రెడ్డికి మహిళంటే గౌరవం లేదని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ వేదికగా మహిళలను అవమానపర్చినా, సాక్షి డిబేట్‌లో రాజధాని అమరావతి మహిళలను వేశ్యలతో పోల్చుతూ మాట్లాడి మహిళల వ్యక్తిత్వాన్ని దెబ్బతీసినా...మాజీ కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి మహిళల గురించి అత్యంత జుగుప్సాకరంగా వ్యాఖ్యలు చేసినా జగన్మోహన్ రెడ్డి ఏనాడూ ఖండించలేదు, నోరు మెదపలేదన్నారు. జగన్ సొంత చెల్లెలు వైఎస్ షర్మిల హైదరాబాద్‌లో తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, తన ఫోన్ సంభాషణను జగన్మోహన్ రెడ్డి విన్నారని చెప్పారు. ఇంతకంటే నీచమైన సంస్కృతి మరొకటి లేదన్నారు. ఇంతకంటే దిగజారిపోయిన వ్యక్తిని ఎక్కడా చూడలేదని ఎమ్మెస్ దుయ్యబట్టారు. వైసీపీ సోషల్ మీడియాలో షర్మిలపై అసభ్యకరమైన పదజాలంతో అవమానించేలా పోస్టులు పెడితే జగన్ కనీసం నోరుమెదపలేదంటే జగన్ వ్యక్తిత్వం ఏంటో అర్థం చేసుకోవచ్చు. మహిళలంటే జగన్మోహన్ రెడ్డి ఎంత చిన్నచూపో ఈ విషయాలను బట్టి అర్థం చేసుకోవచ్చన్నారు. తాజాగా కొవ్వూరు మాజీ శాసనసభ్యుడు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కొవ్వూరు ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గురించి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రపంచం మొత్తం చూసింది. అత్యంత నీచమైన, జుగుప్సాకరమైన భాషలో మహిళలు తలదించుకునేలా ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడాడు. విధివశాత్తు ప్రశాంతిరెడ్డి రెండవ వివాహం చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు, నెల్లూరు జిల్లాలో మంచిమనస్సు, పేరుప్రఖ్యాతులు ఉన్న వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిని వివాహం చేసుకున్నారన్నారు. ఇలాంటి కుటుంబానికి చెందిన ప్రశాంతిరెడ్డిని అవమానించేలా, కించపరిచేలా తన పార్టీ నాయకుడు మాట్లాడితే కనీసం జగన్ స్పందించలేదంటే మహిళల పట్ల, ఏమాత్రం గౌరవం లేదని స్పష్టంగా అర్థమవుతోందన్నారు. మహిళలను కించపరిచేలా మాట్లాడిన వ్యక్తులను రాష్ట్ర ప్రభుత్వం ఉపేక్షించే పరిస్థితి లేదని హెచ్చరించారు.

# కూటమి పాలనపై సర్వత్రా సంతృప్తి

**అమరావతి, పోలవరం ప్రాజెక్టులు సీఎం పూర్తి చేస్తారన్న శ్రీరామ్**

ధర్మవరం. (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలనపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని 19వ డివిజన్ ఇందిరా నగర్ లో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేసిన సంక్షేమ, అభివృద్ధి




కార్యక్రమాలను వివరించారు. అలాగే స్థానికంగా ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీటిని అక్కడే ఉన్న సచివాలయ సిబ్బందికి తెలియజేసి పరిష్కరించాలని సూచించారు. చాలా చోట్ల ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై హర్షం వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల సాంకేతిక కారణాలతో పథకాలు అందకపోవడంపై శ్రీరామ్ స్పందించారు. వీటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించి, పథకాలు వచ్చేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తొలి ఏడాది పాలన పై అంతటా హర్షం వ్యక్తమవుతోందన్నారు. అలాగే సమస్యలను తెలుసుకునేందుకు తమకు ఇది మంచి అవకాశంగా భావిస్తున్నామన్నారు. గత ఐదేళ్ల విధ్వంసం తర్వాత రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణం వేగం పుంజుకుందన్నారు. 2029లోపు అమరావతి పూర్తవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం పై ప్రత్యేకంగా దృష్టి సారించారని, ఆ ప్రాజెక్టు పూర్తి చేస్తారన్నారు. నాలుగేళ్లలో ప్రజలు మరింత అభివృద్ధి చూస్తారని శ్రీరామ్ అన్నారు.



## మంత్రి సవిత పాఠశాల తనిఖీ

**విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం**

పెనుకొండ, (చైతన్యరథం): నియోజకవర్గం పరిగి మండలం ధనాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌలి శాఖ మంత్రి సవిత తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజన చేశారు. భోజనం బాగుందా ఉపాధ్యాయులు అర్థమయ్యేలా బోధిస్తున్నారా ప్రభుత్వం అందించిన యూనిఫామ్ కిట్స్ బుక్స్ అన్నీ మీకు అందాయా అని అడిగి తెలుసుకున్నారు. మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.



పుట్టపర్తి మండలం పెడపల్లి సింల్ విండో అధ్యక్షులుగా కొండూరు విజయ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. పార్టీకి ఎంతో నిబద్ధత క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా విజయకుమార్ ప్రజలకు, పార్టీకి మంచిగా సేవలు అందించారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## ఆత్మకూరులో ఇంటింటికీ తెలుగుదేశం

ఆత్మకూరు, (చైతన్యరథం): మున్సిపాలిటీ రహమత్ నగర్ 13వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి కాలనీవాసుల ఇళ్లవద్దకు వెళ్ళి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఏడాది పాలనపై ప్రజల అభిప్రాయం ం పథకాల అమలులో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

## ఎమ్మిగనూరులో సుపరిపాలనలో తొలిఅడుగు

**పాల్గొన్న ఎంపీ టీజీ భరత్, ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి**

ఎమ్మిగనూరు, (చైతన్యరథం): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు పట్టణంలోని 33వ వార్డు లక్ష్మీపేటలో మంత్రి టీజీ భరత్‌తో కలిసి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని సమావేశమయ్యారు. సత్వర పరిష్కారానికి హామీ ఇచ్చారు. కూటమి ఏడాది పాలనా విజయాలను ప్రజలకు వివరించారు. పథకాలు, కార్యక్రమాలపై వారి అభిప్రాయం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## ప్రైవేట్ వ్యక్తులకు భాజపా వత్తాసు

**ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే**

భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. రాజ్యాంగం నుంచి లౌకికవాదం, సామ్యవాద స్ఫూర్తిని తొలగించేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఆరోపించారు.భువనేశ్వర్‌లో శుక్రవారం నిర్వహించిన 'సంవిధాన్ బచావో' కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. భాజపా నాయకత్వంలో వ్యవస్థలు అతలాకుతలమయ్యాయని మండిపడ్డారు. భాజపా ప్రభుత్వం ప్రజల హక్కుల్ని కాలరాస్తోందని దుయ్యబట్టారు. తమ హక్కుల కోసం దళితులు, ఆదివాసీలు, యువత ఎలా పోరాడాలో తెలుసుకోవాలన్నారు. ఒడిశాలోని ప్రభుత్వ అధికారులు, దళితులపై భాజపా మద్దతుదారులు దాడులకు దిగుతున్నారని, ఇది అమానుషమని ఖర్గే పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో దేశవ్యాప్తంగా 160 ప్రభుత్వరంగ సంస్థల్ని ఏర్పాటు చేస్తే భాజపా ప్రభుత్వం వాటిలో 23 సంస్థల్ని ప్రైవేటీకరణ చేసిందని మండిపడ్డారు. ఎన్డీయే ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం పని చేయడం లేదని, ప్రైవేటు వ్యక్తులకు వత్తాసుగా నిలుస్తోందని విమర్శించారు.

## ప్రేమజంటను కాడెద్దులుగా చేసి

**కర్రలతో కొట్టి పొలందున్నించిన గ్రామస్తులు**

**ఒడిశాలో వెలుగు చూసిన దురాచారం**

సామాజిక కట్టుబాట్లకు వ్యతిరేకంగా ప్రేమ వివాహం చేసుకున్నందుకు ఓ జంటను కాడెద్దులుగా నాగలికి కట్టి పొలం దున్నించిన ఘటన ఒడిశాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాలోని కంజామఝిరా గ్రామానికి చెందిన యువకుడు అదే గ్రామానికి చెందిన తన అత్త కుమార్తెను ప్రేమ వివాహం చేసుకున్నాడు. అయితే ఈ గ్రామంలో అత్త వరుసయ్యే వారి కుమార్తెలను వివాహం చేసుకోవడం నిషేధం. అక్కడి సంప్రదాయాలు, కట్టుబాట్లకు వ్యతిరేకంగా వారు ప్రేమ వివాహం చేసుకోవడంతో ఆగ్రహించిన గ్రామస్థులు ఆ జంటను ఓ నాగలికి కాడెద్దులుగా కట్టారు. వారిని కర్రలతో కొడుతూ.. ఈడ్చుకుంటూ పొలాన్ని దున్నించారు. అనంతరం వారిని గ్రామంలోని ఓ దేవాలయానికి తీసకువెళ్లి శుద్ధి కర్మలు చేయించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వైరల్‌గామారింది.ఈవీడియో తమదృష్టికి వచ్చిందని దర్యాప్తుచేస్తున్నామని పోలీసులు తెలిపారు.



# దాయాదిని మట్టికరిపించిన సిందూర్

- జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోవల్
- విదేశీ మీడియా అసత్య ప్రచారాలపై ఆగ్రహం
- భారత్‌కు నష్టంకలిగించిందని ఒక్క ఆధారం చూపాలని సవాల్



'ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారతకు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోవల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాక్ దాడుల్లో భారతకు నష్టం కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు. చెన్నైలోని ఓ కార్యక్రమానికి హాజరైన దోవల్ మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలను ఎలా ధ్వంసం చేసిందనే విషయాలను వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించి దాయాదికి ముచ్చెమటలు పట్టించామని అన్నారు. సోషల్ మీడియాలో విదేశీ వార్తాసంస్థలు ఆపరేషన్ సిందూర్‌పై ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాలను డోవల్ కొట్టిపడేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్‌అది చేసింది, ఇది చేసిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసిందని మండిపడ్డారు. ఆ దేశంలో ఉగ్ర స్థావరాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే అత్యంత కచ్చితమైన సమాచారంతోనే భారత సైన్యం దాడులు నిర్వహించిందన్నారు. పాకిస్థాన్లోని 13వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి కానీ.. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా లేదని వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై దేశ సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదని అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను, యుద్ధ పరిస్థితులను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగానికి అవసరమైన సాధన సంపత్తిని దేశీయంగానే రూపొందిస్తోందని డోవల్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి ఆ దేశానికి చెందిన పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయన్నారు. పాకిస్థాన్ సైన్యం ఢిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన పతాహ్-11 బాలిస్టిక్ క్షిపణులను భారత బలగాలు... గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400తో మధ్యలోనే సమర్థవంతంగా పేల్చివేశాయని వెల్లడించారు.

## పార్టీ సీనియర్లను అవమానించడం కాంగ్రెస్‌కు మామూలే

- సీఎం సిద్ధరామయ్యకు రాహుల్ నో అపాయింట్‌మెంట్
- భాజపా నేత అమిత్ మాలవీయ విమర్శ

కర్ణాటకలో అధికార మార్పుపై వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కలవడానికి ఢిల్లీ వెళ్లగా ఆయనకు అపాయింట్‌మెంట్ లభించలేదు. దీంతో రాహుల్ గాంధీపై భాజపా విమర్శలు గుప్పించింది. సొంత పార్టీ సీనియర్ నేత, ఓ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన సిద్ధరామయ్య దేశ రాజధానికి వస్తే రాహుల్ ఆయనకు అపాయింట్మెంట్ ఇవ్వకుండా అవమానించి పంపించేశారని భాజపా నేత అమిత్ మాలవీయ విమర్శించారు. కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులను గాంధీ కుటుంబం అవమానించడం ఇదే మొదటిసారి కాదని మాలవీయ పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ సీనియర్ నేత వీరేంద్ర పాటిల్‌ను ఆ పార్టీ ఇదే విధంగా అవమానించిందన్నారు. ఆయనను అప్పట్లో రాజీవ్ గాంధీ అప్రజాస్వామికంగా సీఎం పదవి నుంచి తొలగించారని గుర్తు చేశారు. అందువల్లే నాడు కర్ణాటకలో కాంగ్రెస్ బలహీనపడిందన్నారు. ఇప్పుడు సిద్ధరామయ్యపై కుట్ర పన్ని డీకే శివకుమార్ సీఎం పీఠాన్ని లాక్కోవాలని చూస్తున్నా.. రాహుల్ మాత్రం ఈ విషయంపై ఆయనతో చర్చలు జరపడానికి అవకాశం ఇవ్వకుండా అవమానించారని అన్నారు. కర్ణాటకలో సీఎం పీఠం మార్పుపై గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సిద్ధరామయ్యకు రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం విమర్శలకు దారి తీసింది. అయితే ఇటీవల కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీతో భేటీ కావడం గమనార్హం.



## రూ.49 వేల కోట్ల కుంభకోణంలో మాజీ డైరెక్టర్ అరెస్టు

**ఆంధ్రప్రదేశ్ సహా పది రాష్ట్రాల్లో బాధితులు**

పెట్టుబడిదారుల నుంచి వేల కోట్లకు మోసం చేసిన కేసులో ఫెరల్ అగ్రో టెక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గుర్నామ్ సింగ్(69)ను ఉత్తరప్రదేశ్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు అరెస్టు చేశారు. దాదాపు 10 రాష్ట్రాల్లో రూ. 49 వేల కోట్ల స్కామ్ జరిగింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్వంత్ అగ్రోటెక్ లిమిటెడ్‌ను 2011లో పెరల్ అగ్రో టెక్ కార్పొరేషన్‌గా మార్చారు. ఆ తర్వాత దాదాపు 10 రాష్ట్రాల్లో దీని కార్యకలాపాలు ప్రారంభించారు. ఆర్బీఐ నుంచి ఎలాంటి రిజిస్ట్రేషన్ పొందకుండానే బ్యాంకింగ్ కార్యకలాపాలు కొనసాగించించారు. ఈ క్రమంలో కంపెనీ అధికారులు ప్రజలతో పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టించారు. డిపాజిట్లు చేస్తే మంచి



రిటర్నులు వస్తాయని, భూములు ఇస్తామని ఆశ చూపించారు. అందుకు సంబంధించిన బాండ్లను, రశీదులను కూడా జారీ చేశారు. ఇలా ఉత్తరప్రదేశ్, అస్సాం, పంజాబ్, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ సహా మొత్తం 10 రాష్ట్రాల్లోని పెట్టుబడిదారుల నుంచి దాదాపు రూ. 49వేల కోట్లను వసూలు చేశారు. అయితే, ఆ తర్వాత భూమి లేదా డిపాజిట్ చేసిన డబ్బులను తిరిగి ఇవ్వకుండా పెట్టుబడి పెట్టినవారిని మోసం చేశారు. కాగా.. ఈ కుంభకోణంపై నమోదైన కేసును ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆర్థికనేరాల విభాగానికి అప్పగించింది. ఈ కేసులో 10 మంది నిందితుల్లో ఒకరైన గుర్నామ్ సింగ్‌ను తాజాగా అరెస్టు చేశారు. 2012-2015 మధ్య అతడిపై ఢిల్లీలో కేసులు నమోదు కాగా.. 2016లో సీబీఐ అరెస్టు చేసింది. ఆరు నెలల తర్వాత బెయిల్‌పై బయటకు వచ్చిన అతడు తొమ్మిదేళ్ల పాటు రహస్య జీవితాన్ని గడిపాడు. ఈ కేసుకు సంబంధించిన మరో నలుగురు నిందితులు ఇప్పటికే జైల్లో ఉన్నారు..

## 22 మంది మావోయిస్టుల లొంగుబాటు

**భద్రతా దళాల నిరంతర వత్తిడి ప్రభావం**

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లాలో 22మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వారిలో 14 మంది పురుషులు, 8 మంది మహిళలు ఉన్నారు. బస్తర్ డివిజన్‌లో భద్రతా దళాల నిరంతర ఒత్తిడి, రాష్ట్ర ప్రభుత్వ పునరావాస విధానం వల్ల ప్రభావితమై పెద్ద సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోతున్నారు. ఈ క్రమంలోనే నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ ప్రాంతంలో చురుగ్గా ఉన్న 22 మంది ఎస్పీ రాబిన్సన్ గుడియా ముందు లొంగిపోయారు. వీరిలో కుతుల్ ఏరియా కమిటీ కమాండర్ సుఖలీ కూడా ఉన్నారు. ఈ విషయాన్ని పోలీసులు శుక్రవారం వెల్లడించారు.ఈ 22 మంది మావోయిస్టులపై మొత్తం రూ.37లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు.





# శిథిలాల బతుకులు!

**గాజాలో దారుణ జీవన పరిస్థితులు.. ఆకలితో ఆస్తులమ్ముకుంటున్న పాలస్తీనియన్లు**
**లీటర్లు పెట్రోలు 25 డాలర్లు.. కిలో పంచదార 100 డాలర్లు**

ఇజ్రాయెల్‌తో భీకర యుద్ధంలో ఆర్థికంగా కుదేలైన గాజాలో దారుణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఆహారం, ఇంధనం, ఔషధాల కొరత ఎదుర్కొంటున్న పాలస్తీనియన్లకు కరెన్సీ కష్టాలూ తీవ్రమయ్యాయి. యుద్ధం నేపథ్యంలో అక్కడి బ్యాంకులు, ఏటీఎంలు పనిచేయకుండా పోవడంతో తాజా పరిస్థితి తలెత్తింది. రోజువారీ ఖర్చులకు అవసరమైన నగదు కోసం మధ్యవర్తులను ఆశ్రయించాల్సి వస్తోంది. గతంలో ఐదుశాతం కమీషన్ తీసుకున్న దళారులు ఇప్పుడు 40శాతానికి పెంచేశారని, దీంతో నిత్యవసరాలు కొనేందుకు ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందని పాలస్తీనా వాసులు వాపోతున్నారు. సాధారణంగా గాజా వాసులు చాలా లావాదేవీలకు ఇజ్రాయెల్ కరెన్సీ షెకెల్స్ ఉపయోగిస్తారు. అయితే, యుద్ధం నేపథ్యంలో పాలస్తీనియన్లకు నగదు సరఫరాను టెల్ అవీవ్ నిలిపివేసింది. ఇలా ఓవైపు కొత్త కరెన్సీ నిలిచిపోగా.. చిరిగిపోయిన, పాడైన నోట్లను వ్యాపారులు అనుమతించకపోవడం స్థానికులకు మరింత ఇబ్బందిగా మారింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, భారీ నిరుద్యోగిత, పొదుపు చేసుకున్న డబ్బు కూడా ఖర్చు కావడం వంటివి ఆయా కుటుంబాలపై మరింత భారాన్ని మోపుతున్నాయి.

హమాస్ ఆయుధాల కొనుగోలు సామర్థ్యాన్ని తగ్గించడంలో భాగంగా ఇజ్రాయెల్ గాజాలోకి నగదును నిలిపివేసినట్టు సమాచారం. ఇదే సమయంలో స్థానికంగా ఉండే సంపన్న కుటుంబాలు బ్యాంకులనుంచి డబ్బులు ఉపసంహరించుకొని దేశం విడిచి వెళ్లిపోయారనే వాదన ఉంది. విదేశీ వ్యాపారులు కూడా వస్తువుల విక్రయాలకు నగదునే డిమాండ్ చేస్తుండటం కొరతకు కారణాలని నిపుణులు చెబుతున్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుంటున్న బ్రోకర్లు షెకెల్ను డాలర్‌లోకి మార్చేందుకు భారీగా కమీషన్ తీసుకుంటున్నారు. ప్రారంభంలో ఐదుశాతం తీసుకోగా.. ఇప్పుడు 40 శాతానికి పెంచేశారని స్థానికులు వాపోతున్నారు. నిత్యావసరాలు కొనేందుకు భారీగా చెల్లించాల్సి వస్తోందన్నారు.

"రవాణాతోపాటు కూరగాయలు, ఆహారం, నీరు, ఔషధాలు.. ఇలా ఏది కొనాలన్నా నగదు అవసరం. దీని కోసం అన్నీ అమ్ముకోవాల్సి వస్తోంది. పిండి, ఆహారపదార్థాలు కొనేందుకు నా బంగారాన్నే అమ్మేశా" అని షాహిద్ అజర్ అనే మెడికల్ షాప్ యజమాని వాపోయారు. యుద్ధంతో తన వ్యాపారమంతా నాశనమైందన్న ఆయన.. ప్రస్తుతం కుటుంబ పోషణకు భారీగా ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. గతంలో రెండు రోజులకు నాలుగు డాలర్లు ఖర్చు అయితే, ఇప్పుడది 12 డాలర్లకు పెరిగిందన్నారు. చక్కెర ధర భారీగా పెరిగిపోయిందని, యుద్ధానికి ముందు కిలో ధర 2 డాలర్లుగా ఉండగా.. ఇప్పుడది 80-100 డాలర్లు పలుకుతోందని మరో స్థానికుడు పేర్కొన్నాడు. లీటరు పెట్రోల్ 25 డాలర్లుగా ఉందని చెప్పాడు.

ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం.. 2024 చివరలో గాజాలో 80 శాతం మంది నిరుద్యోగులే ఉండగా.. ఇప్పుడది మరింత ఎక్కువైంది. గతేడాది అక్కడ ద్రవ్యోల్బణం 230 శాతం పెరిగింది. అయితే, ఈ ఏడాది జనవరిలో కాల్పుల విరమణతో అది స్వల్పంగా తగ్గినప్పటికీ.. ఒప్పందం నుంచి ఇజ్రాయెల్ వైదొలగడంతో మళ్లీ భారీగా పెరిగింది. మరోవైపు నగదు సంక్షోభం నుంచి బయటపడేందుకు చర్యలు చేపట్టిన పాలస్తీనా వాణిజ్య విభాగం.. గతేడాది డిజిటల్ పేమెంట్స్ వ్యవస్థను ప్రవేశపెట్టింది. అయితే, అది కొంతమందికే చేరువైనట్టు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

# బౌద్ధారామంపై విమాన దాడి

**మయన్మార్‌లో దుర్ఘటన.. 23మంది మృతి**

మయన్మార్‌లోని సగయింగ్ ప్రాంతంలోని ఓ బౌద్ధారామంపై జరిగిన వైమానిక దాడిలో 23మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 30మందికి పైగా గాయాలపాలైనట్లు అక్కడి మీడియా వెల్లడించింది. క్షతగాత్రుల్లో పదిమంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆన్‌లైన్ మీడియా పేర్కొంది. బౌద్ధారామానికి చుట్టుపక్కల గ్రామాలనుంచి దాదాపు 150మంది అక్కడ ఆశ్రయం పొందుతున్నారని తిరుగుబాటుదారుల నాయకుడొకరు చెప్పారు. అయితే, ఈ దాడులపై అక్కడి మిలిటరీ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఫిబ్రవరి 2021లో ఆంగ్ సాన్ సూకీ ప్రభుత్వాన్ని కూలగొట్టి.. సైన్యం అధికారాన్ని స్వాధీనం చేసుకున్నప్పటి నుంచి మయన్మార్ అల్లకల్లోలంగా ఉంది. క్రమంగా అది అంతర్యుద్ధానికి దారితీసింది. శాంతియుత నిరసనలను సైన్యం అణిచివేయడంతో.. తిరుగుబాటు దారులు ఆయుధాలు చేపట్టారు. దీంతో సైన్యం, తిరుగుబాటుదారుల మధ్య ఘర్షణలతో మయన్మార్ అట్టుడుకుతోంది. ఈ క్రమంలోనే బౌద్ధారామంలో తిరుగుబాటుదారులు తలదాచుకుంటున్నట్లు సమాచారం అందుకున్న సైన్యం వైమానిక దాడికి పాల్పడినట్టు తెలుస్తోంది.



# ఆల్జీమర్స్ ఆపరేషన్‌పై డ్రాగన్ బ్యాన్

అల్జీమర్స్ వ్యాధికి ఓ శస్త్రచికిత్స విధానం చైనాలో ఇటీవల పాపులర్ అయ్యింది. అన్ని రాష్ట్రాల్లోని ప్రైవేటు ఆసుపత్రులు విస్తృతంగా ఈ విధానంలో చికిత్స అందించడం ప్రారంభించాయి. తాజాగా దీనిపై దృష్టిపెట్టిన అక్కడి జాతీయ వైద్య విభాగం.. ఎల్వీపి సర్జరీపై నిషేధాన్ని విధించింది. ఈ విధానం సురక్షితం, సమర్థతకు సంబంధించి స్పష్టమైన ఆధారాల్లేవని పేర్కొంది. దీంతో నాలుగేళ్లుగా దాదాపు 400 ఆసుపత్రుల్లో చేపట్టిన శస్త్రచికిత్సా విధానానికి బ్రేక్ పడినట్లయ్యింది. ఝెజియాంగ్ ప్రావిన్సులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చెందిన ఓ మైక్రోసర్జరీ నిపుణుడు.. అల్జీమర్సుకు 2021లో తొలిసారి లింఫాటిక్ వేనస్ అనస్టోమోసిస్ విధానంలో చికిత్స చేశాడు. అనంతరం ఏడాది కాలంలోనే ప్రాచుర్యం పొందింది. ఈ నాలుగేళ్లలో



అన్ని రాష్ట్రాల్లో దాదాపు 382 ఆసుపత్రుల్లో ఈ చికిత్స చేయడం ప్రారంభించారు. 60-80 శాతం రోగుల్లో ఇది సమర్థమంతంగా పనిచేస్తోందని కొందరు వైద్యులు చెప్పిన వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం అయ్యాయి. దీనిపై కొందరు నిపుణులు ఆందోళన వ్యక్తం చేయడంతో ప్రభుత్వం దృష్టి సారించింది. ఎల్వీపి సర్జరీ విధానాన్ని కొన్ని ఆసుపత్రులు చేపడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, అయితే దీని భద్రత, సమర్థతకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవని చైనా నేషనల్ హెల్త్ కమిషన్ పేర్కొంది. వెంటనే ఈ చికిత్సను ఆపేలా చర్యలు తీసుకోవాలని స్థానిక వైద్యాధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఇదిలాఉంటే, అల్జీమర్స్ అనేది నాడీ క్షీణత రుగ్మత. క్రమంగా జ్ఞాపకశక్తిని, ఆలోచన, అభ్యసన సామర్థ్యాన్ని, నిర్వహణ నైపుణ్యాలను కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటాయి. దీనికి చికిత్స లేదు. కొన్నిరకాల మందులతో వ్యాధి లక్షణాలను అదుపులో ఉంచుకోవచ్చు.

# పాక్‌పై బలోచ్ పంజా

పాకిస్థాన్‌లో బలోచ్ రెబల్స్ చెలరేగిపోతున్నారు. తాజాగా దక్షిణ బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో పలు వాహనాలపై దాడిచేసి తొమ్మిదిమందిని కాల్చి చంపారు. ముందుగా గురువారం సాయంత్రం పలు బస్సులను ఆపి వీరిని కిడ్నాప్ చేశారు. అనంతరం సమీపంలోని పర్వతాల్లోకి తీసుకెళ్లి హత్య చేసినట్టు ఓ ఆంగ్ల వార్తా సంస్థ వెల్లడించింది. అర్ధరాత్రి వారి మృతదేహాలు బయటపడినట్టు గవర్నమెంట్ అధికారి ఒకరు తెలిపారు. ఇప్పటివరకు ఏ గ్రూపు ఈ దాడికి బాధ్యత వహించలేదు. కానీ, ఈ ప్రాంతంలో గతంలో ఇలాంటి ఘటనలకు పాల్పడిన చరిత్ర బలోచ్ రెబల్స్‌కు ఉంది. ముఖ్యంగా పంజాబ్ ప్రావిన్స్ వారిని గుర్తించి మరీ కిడ్నాప్ చేశారు. బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ పాక్ ప్రభుత్వంపై అతిపెద్ద దాడిని మంగళవారం ప్రారంభించింది. దీనికి 'ఆపరేషన్ బామ్' అనే పేరు పెట్టింది. బలోచిస్థాన్ ప్రావిన్స్‌లోని చాలా జిల్లాల్లో ప్రభుత్వ, సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసింది. దశాబ్దాల నాటి పోరాటంలో కొత్త అధ్యాయం మొదలైందని ఈసందర్భంగా ఆ సంస్థ పేర్కొంది. పంజ్గగర్, సురబ్, కెచ్, ఖరన్ జిల్లాల్లో కలిపి 17దాడులు నిర్వహించింది. వీటికి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్‌లు, మిలిటరీ చెక్ పాయింట్లున్నాయి. ఈ ఘటనపై బీఎల్ఎఫ్ ప్రతినిధి మాట్లాడుతూ బలోచిస్థాన్ లిబరేషన్ వార్‌లో మరో సూర్యోదయం అయిందన్నారు. భద్రతా దళాల ఆయుధాలు, సిబ్బందిని లక్ష్యంగా చేసుకొన్నట్టు చెప్పారు.

# మళ్లీ.. ఉద్యోగుల కుదింపు ప్రక్రియ

**1300మంది దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్ల తొలగింపు**

అమెరికాలో ఉద్యోగాల కుదింపు ప్రక్రియ మళ్లీ మొదలైంది. తాజాగా విదేశాంగ శాఖలో చర్యలు చేపట్టిన ట్రంప్ యంత్రాంగం.. 1300మంది ఉన్నతాధికారులను తొలగించేందుకు సిద్ధమైంది. ఈ జాబితాలో 1107మంది సివిల్ సర్వెంట్లు, స్థానికంగా పనిచేస్తున్న 246 మంది దౌత్యవేత్తలు ఉన్నట్లు సమాచారం. వీరికి లేఆఫ్ నోటీసుల జారీ మొదలైనట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. నోటీసులు అందుకున్న దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్లు 120 రోజులపాటు సెలవుల్లో ఉంటారని, తర్వాత అధికారికంగా ఉద్యోగం నుంచి తొలగించనున్నట్టు తెలిసింది. అయితే, వీరిలో ఎక్కువమందికి 60 రోజుల సమయమే ఇచ్చినట్టు వార్తలు వస్తున్నాయి. శాఖల పునర్వ్యవస్థీకరణలో భాగంగా దౌత్య ప్రాధాన్యాలపై దృష్టి పెట్టామని తాజా నోటీసుల్లో పేర్కొన్నట్లు సమాచారం. ఈ ప్రణాళికను అధ్యక్షుడు ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రూబియోతోపాటు వీరి మిత్రపక్షాలు ప్రశంసిస్తున్నప్పటికీ.. ప్రస్తుత, మాజీ దౌత్యవేత్తలు మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విదేశాల్లో ఇప్పటికే ఉన్న ముప్పుతోపాటు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని తాజా చర్యలు బలహీనపరుస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.

చైతన్య రథం
సినిమా
శనివారం 12 జూలై 2025





## హీరోగా గాలి కిరీటి

గాలి జనార్దనరెడ్డి తనయుడు కిరీటి హీరోగా పరిచయమవుతున్న చిత్రం ‘జూనియర్’. శ్రీలీల హీరోయిన్. జెనీలియా, వైవా హర్ష తదితరులు కీలక పాత్రలు పోషించారు. కాలేజీ నేపథ్య కథాంశంతో రాధాకృష్ణ తెరకెక్కించిన సినిమా ఈనెల 18న విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు రాజమౌళి.. తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు.



# కూలీలో పూజా స్పెషల్ సాంగ్

హీరో రజినీకాంత్ నటిస్తున్న ‘కూలీ’ చిత్రం ఇప్పటికే అదిరిపోయే అంచనాలు క్రియేట్ చేసింది. సినిమాను దర్శకుడు లోకేశ్ కనగరాజ్ డైరెక్ట్ చేస్తుండటంతో బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందా? అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. అయితే, సినిమానుంచి వరుసగా అప్డేట్స్ ఇస్తూ మేకర్స్ మరింత ప్రమోట్ చేస్తున్నారు. తాజాగా ‘మోనిక’ అనే సాంగ్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ పాటను పెప్పీ డ్యాన్స్ నెంబర్‌గా అనిరుధ్ రవిచందర్ కంపోజ్ చేశారు. ఈ పాటలో పూజా హెగ్డే అదిరిపోయే స్టెప్పులతో ఆకట్టుకుంది. ఈ సాంగ్ సినిమాకు స్పెషల్ అట్రాక్షన్ కావొచ్చన్న టాక్ మొదలైంది. ఇక ఈ సినిమాలో రజినీకాంత్ పాత్ర పవర్‌ఫుల్‌గా ఉండనుంది. సినిమాలో ఉపేంద్ర, నాగార్జున, శ్రుతిహాసన్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తుండగా సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు.



# సుప్రీంకోర్టుకు వెళ్తా..


ఉదయ్‌పూర్ ఫైల్స్ విడుదలపై ఒక్కరోజు ముందు స్టే విధించడం ఊహించలేదని ఆ చిత్ర దర్శకుడు ఎస్ భరత్ అన్నారు. ఈమేరకు సుప్రీం కోర్టును ఆశ్రయిస్తానని తెలిపారు. “మా సినిమాని నిలిపివేయాలంటూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు కాగా అది తిరస్కరణకు గురైంది. ఢిల్లీ హైకోర్టు మాత్రం స్టే ఇచ్చింది. అలా ఎలా జరిగిందో నాకు తెలియదు. దీనిపై మేం సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం” అన్నారు. 2022లో ఉదయపుర్‌లో జరిగిన దర్జీ కన్హయ్యలాల్ హత్య, తదనంతర పరిణామాల నేపథ్యంతో రూపొందిన సినిమా ఇది. కన్హయ్య పాత్రలో విజయ్‌రాజ్ నటించారు. రజనీష్ దుగ్గల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ట్రైలర్ విడుదలైన నాటినుంచి సినిమాపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. చిత్రాన్ని బ్యాన్ చేయాలంటూ పలు రాజకీయ పార్టీలు డిమాండ్ చేశాయి. సినిమా విడుదలైతే మత సామరస్యం దెబ్బతినే అవకాశం ఉందంటూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. కొన్ని మార్పులు చేర్పులతో.. సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయి. వాస్తవానికి సినిమా శుక్రవారం విడుదల కావాల్సి ఉంది.

## మొదటి భాగంలో పావుగంటే

నితీష్ తివారీ తెరకెక్కిస్తోన్న ‘రామాయణ’ ఎపిక్‌కు సంబంధించి పాత్రలను పరిచయం చేస్తూ ఇప్పటికే గ్లింప్స్ వదిలారు. ఆ రోజునుంచి సినిమాకు సంబంధించిన ఏదోక వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. రెండు భాగాలుగా రానున్న రామాయణలోని –మొదటి భాగంలో హనుమంతుడి పాత్రధారి సన్నీ డియోల్ పావుగంటకు మించి కనిపించదట. రెండో భాగంలో ఆయన పాత్రే కీలకం కానున్నట్టూ చెబుతున్నారు. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ.. సోషల్ మీడియాలో బాగా షేర& అవుతోంది. జఠాయువు పాత్రకు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అమితాబ్ బచ్చన్ వాయిస్ ఓవర్ ఇవ్వనున్నట్లు నిన్నటి వరకూ సాగిన ప్రచారం. శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోన్న సినిమా మొదటిభాగం వచ్చే ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకురానుంది. రెండో భాగం 2027లో విడుదల కానుంది.



# సీజీపట్ల చిరు సంతృప్తి



‘విశ్వంభర’ చిత్రంలోని సీజీ పనితనం పట్ల కథానాయకుడు చిరంజీవి సంతృప్తి వ్యక్తం చేశారట. చిరంజీవి తాజా సోషియో ఫాంటెసీ చిత్రం ‘విశ్వంభర’ను దర్శకుడు వశిష్ట తెరకెక్కిస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పటికే సినిమా అనేకసార్లు వాయిదా పడుతూ వచ్చింది. అందుకు గ్రాఫిక్సే కారణమంటూ చిత్రబృందం చెప్పుకొచ్చింది. తాజాగా సినిమాకు సంబంధించిన 45 నిమిషాల సీజీ వర్క్‌ను చిరంజీవి చూసి, సంతోషం వ్యక్తం చేశారని టాక్. కాగా, సినిమాకు సంబంధించి మిగతా ప్యాచ్ వర్క్, సాంగ్ షూట్‌ను త్వరగా ముగించాలని యూనిట్‌కు చిరు సూచించారట. త్రిష హీరోయిన్‌గా నటిస్తుంటే.. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. యువీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో దీన్ని నిర్మిస్తోంది. విశ్వంభర కొత్త రిలీజ్ డేట్‌పట్ల ఉత్కంఠ మొదలైంది. జనవరిలో రావాల్సిన సినిమా, ప్రస్తుతం సెప్టెంబర్ 18 డేట్‌లో విడుదల కావొచ్చన్నది స్ట్రాంగ్ బజ్. సేఫ్ సైడ్‌గా సెప్టెంబర్ 25ని కూడా మేకర్స్ చూస్తున్నారట.

# ఓటీటీకి కుబేర రెడీ

ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రల్లో శేఖర్ కమ్ముల తెరకెక్కించిన చిత్రం ‘కుబేర’. హిట్టు టాక్ తెచ్చుకున్న సినిమా ఓటీటీకీ సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వేదికగా జులై 18నుంచి స్ట్రీమింగ్ కానుందట. కుబేర ఓటీటీ విడుదలపై సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలకు చెక్ పెడుతూ.. అమెజాన్ ఓ పోస్టర్‌తో అధికారిక ప్రకటన చేసింది.



దేశంలోనే అత్యంత సంపన్నుడైన గ్లోబల్ ఎంటర్ప్రైజెస్ సీఈవో నీరజ్ మిత్ర (జిమ్ సర్భ్) ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా నిలవాలని కలలు కంటాడు. ఆ కల కోసం ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సాగర్ ప్రాజెక్టుపై దృష్టి పెడతాడు. రూ.లక్ష కోట్ల డీల్ కుదుర్చుకుంటాడు. ఆ మొత్తం డబ్బులో రూ.50 వేల కోట్లు బ్లాక్ .. మిగిలిన డబ్బు వైట్‌లో ఇవ్వాలని నీరజ్‌కు సిద్ధప్ప షరతు విధిస్తాడు. ఈ పనిని సమర్థంగా చేయడం కోసం జైల్లో ఉన్న మాజీ సీబీఐ అధికారి దీపక్ తేజ్ (నాగార్జున)ను బయటకు తీసుకొస్తాడు. ఈ పని కోసం దీపక్ బిచ్చగాళ్లను ఎంచుకుంటాడు. పని పూర్తి కాగానే నలుగురు బిచ్చగాళ్లను చంపేయాలని నీరజ్ ప్లాన్ చేయగా.. వారిలో ఒకడైన దేవా (ధనుష్) తప్పించుకుంటాడు. మరి వీళ్ల చేతికి దేవా దొరికాడా? తన ఖాతాలో ఉన్న వేల కోట్ల డబ్బును దేవా ఏంచేశాడు? అన్నది తెరపై చూడాల్సిన కథ.



## ‘అతడు’ చుట్టూ పెద్ద సినిమాలే!

కెరీర్ ఆరంభంనుంచీ ప్రయోగాలు, సాహసాలతో ముందుకెళ్తున్న హీరో మహేష్.. ఆడియన్స్‌కి గుర్తుండిపోయే సినిమాలే చేశారు. అలాంటి వాటినుంచి రీ రిలీజ్‌కి వస్తోన్న చిత్రమే–“అతడు”. త్రివిక్రమ్‌తో మహేష్ చేసిన మొదటి సినిమా. కల్ట్ క్లాసిక్‌గానే కాదు, మహేష్ కెరీర్‌లోనే రీ రిలీజ్‌లో ఎక్కువ వసూళ్లు అందుకోగల పొటెన్షియల్ సినిమా కూడా ఇదేనని చెప్పాలి. ఈసారి మహేష్ బర్త్‌డే కానుకగా ఆగస్ట్ 9న అతడు రీ రిలీజ్‌కి డేట్ ఫిక్స్ చేశారు. కానీ దీనికి కొత్త సినిమాల సెగ తప్పేలా లేదు. ఓపెనింగ్స్ వరకు బాగానే ఉంటాయి కానీ మరికొన్ని రోజులు థియేటర్స్‌లో రన్ అవ్వగలిగే సత్తా ఈ సినిమాకి సొంతం. కానీ దీనికి ముందు కింగ్‌డమ్, ఇది వచ్చే వారంలోనే వార్ 2, కూలీలాంటి భారీ చిత్రాలూ అటూ ఇటూ ఉన్నాయి. వీటితో అతడు వసూళ్లకు ఖచ్చితంగా ఎఫెక్ట్ కావొచ్చన్న టాక్ వినిపిస్తోంది.